మా కలం.. మీ గళం..

# మన గళం

దిన పత్రిక

RNI : APTEL/ 2017/74310

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ | ఎడిటర్ : నంద కిషోర్ | సంపుటి : 08 | సంచిక : 42 | ఆదివారం | 13 - 07 - 2025 | పేజీలు: 8 | వెల: 4


## అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి



3లో..

# 14న భూమికి తిరిగి రానున్న శుక్లా

- కాలిఫోర్నియాలో ల్యాండ్ కాగానే క్వారంటైన్‌కు తరలింపు
- వారం రోజుల పాటు వారి ఆరోగ్యం, ఫిట్‌నెస్‌ను పర్యవేక్షించనున్న ఇస్రో వైద్యులు



మన గళం డెస్క్ : భారత వ్యోమగామి శుభాంశు శుక్లా భూ మికి తిరిగి వచ్చిన అనంతరం వారం రోజుల పాటు క్వారం టైన్‌లో ఉండనున్నారు. యాక్సియమ్-4 మిషన్‌లో భాగంగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ఐఎస్ఎస్) వెళ్లిన శుభాంశు శుక్లా, ఆయనతో పాటు మరో ముగ్గురు వ్యోమగాములు ఈ నెల 14న భూమికి తిరిగి రానున్నారు. జులై 15న కాలిఫోర్నియా తీరంలో వారు ల్యాండ్ కాగానే వారిని ఏడు రోజుల పాటు క్వారంటైన్‌కు తరలించనున్నట్లు అధికారులు తెలిపారు. వ్యోమ గాములు అంతరిక్షంలో భారరహిత స్థితిని అనుభవించినందున భూవాతావరణానికి వారి శరీరాలు అలవాటు పడేందుకు వీలుగా ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ఇస్రోకు చెందిన వైద్యాధికారులు వారం రోజుల పాటు వ్యోమగాముల ఆరోగ్యం, ఫిట్‌నెస్‌ను నిరంతరం పర్యవేక్షిస్తారు. అంతేకాకుండా, అంతరిక్షంలో వ్యోమగాముల శరీరాలపై పడిన ప్రభావాన్ని కూడా వైద్యాధికారులు అధ్యయనం చేయనున్నారు.



## మాట నిలబెట్టుకుంటూ 16వ రోజ్‌గార్ మేళా

మన గళం, న్యూఢిల్లీ : ఉపాధికల్పనకు అమిత ప్రాధాన్యాన్ని ఇస్తామన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన మాట నిలబెట్టుకుంటూ 16వ రోజ్‌గార్ మేళాను నిర్వహించారు. యువతకు బతుకుదెరువును చూపించి వారికి సాధికారతను కల్పించడంతో పాటు, దేశ నిర్మాణంలో యువత పాలుపంచుకొనేందుకు చక్కని అవకాశాలను ఇవ్వడంలో రోజ్‌గా ర్ మేళాముఖ్య పాత్ర పోషిస్తుంది.

2 లో..

## ఛత్తీస్‌ఘడ్‌లో లొంగిపోయిన 23 మంది నక్సలైట్లు



మన గళం డెస్క్ : కరుడుగట్టిన 23 మంది నక్సలైట్లు ఇవాళ ఛత్తీస్‌ఘడ్‌లో లొంగిపోయారు. దీంట్లో మూడు జంటలు కూడా ఉన్నాయి. ఆ మొత్తం నక్సలైట్లపై సుమారు కోటి 18 లక్షల నజరానా ఉన్నది. సుక్మా జిల్లాలో ఆ నక్సల్స్ లొంగిపోయినట్లు సీనియర్ పోలీసు అధికారి తెలిపారు. సరెండర్ అయి న నక్సల్స్‌లో 11 మంది సీనియర్ కేడర్ సభ్యులు

2లో..

## అనుమతులు లేకుండా యూనివర్సిటీ పారంభించడం పెద్ద తప్పు



- వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ వర్సిటీ విద్యార్థుల సమస్యలపై షర్మిల ఆందోళన
- సీఓఏ అధికారులను కలిశానని షర్మిల వెల్లడి

మన గళం, అమరావతి : ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కడపలోని వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ యూనివర్సిటీ విద్యార్థుల సమస్యలపై ఆందోళన వ్యక్తం చేశారు. విజయవాడలో కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ (సీఓఏ) అధికారులతో భేటీ అయిన షర్మిల, విద్యార్థుల భవిష్యత్తు

2లో..

# శాంతి భద్రతలకు భంగం కలిగిస్తున్న వైసీపీ



- రప్పా రప్పా అనడంలో ఒక రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రిగా మీ భాషా అదేనా
- వైసీపీని ప్రజలు ఎప్పుడో మానసికంగా నరికి అవతల పడేశారు
- మన్యం జిల్లా కేంద్రంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో మంత్రి డీబీవీ స్వామి

మన గళం, పార్వతీపురం (మన్యం జిల్లా): వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రప్పా రప్పా అనడంలో ఒక రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రిగా మీ భాషా అదేనా అని ప్రశ్నించారు. వైసీపీని ప్రజలు ఎప్పుడో మానసికంగా నరికి అవతల పడేశారని విమర్శించారు. ఇవాళ(శనివారం) మన్యం జిల్లాలో మంత్రి పర్యటించారు. మన్యం జిల్లా కేంద్రంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో మంత్రి డీబీవీ స్వామి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే బొనేల విజయచంద్ర, కూటమి నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి బాల వీరాంజనేయ స్వామి మాట్లాడారు. యథా రాజా తథా

## నా కుమారుడు అమెరికా ప్రెసిడెంట్ కావాలనేది నా కోరిక



- తన కుమారుడు అమెరికాలో పుట్టి పెరిగాడన్న పాల్
- మస్క్ తో కలిసి పనిచేసే అవకాశాలున్నాయని వ్యాఖ్య
- నర్సు నిమిష ప్రియకు క్షమాభిక్ష పెట్టాలని విన్నపం

మన గళం డెస్క్ : అమెరికాను కాపాడేందుకు మూ డో పార్టీ కావాలని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ అన్నారు. మస్క్ తో కలిసి పనిచేసే అవకాశాలు న్నాయని చెప్పారు. మస్క్ దగ్గర డబ్బు ఉంది, తనకు ఫాలోయింగ్ ఉందని అన్నారు. తన కుమారుడు అమె రికాలోనే పుట్టి పెరిగాడని... తన కుమారుడు అమెరి కాకు ప్రెసిడెంట్ కావాలనేదే తన కోరిక అని చెప్పారు. యెమెన్ లో పని చేస్తున్న కేరళ నర్సు నిమిష ప్రియ ఉరిశిక్షపైనా కేఏ పాల్ స్పందించారు. ఈ నెల 16న ఆమెకు శిక్షను అమలు

2లో..

## 20 మందిని కస్టడీలోకి తీసుకున్నారు వాళ్ల అరెస్ట్ చూపించలేదు

- రాష్ట్రంలో చంద్రబాబు నిరంకుశ పాలన సాగుతోందన్న జగన్
- చట్ట ప్రకారం నిరసనలు తెలిపినా అక్రమ కేసులు ఎదుర్కోవాల్సి వస్తోందని వ్యాఖ్య
- సినిమా పోస్టర్ ప్రదర్శించిన యువకుడిని జైల్లో పెట్టారని మండిపాటు




మన గళం, అమరావతి : కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్ మరో సారి తీవ్ర స్థాయిలో విరుచు కుపడ్డారు. ఎక్స్ వేదికగా ఆయన స్పందిస్తూ... ప్రభు త్వాన్ని ప్రశ్నించే గొంతుక లను పోలీసు వ్యవస్థను అడ్డు పెట్టుకుని నులి మేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రజాస్వామికమైన ప్రాథమిక హక్కులకు భంగం కలుగు తోందని అన్నారు. చంద్రబాబు నిరంకుశ పాలనలో ప్రజల హక్కులు

2లో..

## సిట్ విచారణకు విజయసాయిరెడ్డి డుమ్మా

- ముందుగా నిర్ణయించుకున్న కార్యక్రమాలు ఉన్నాయంటూ సిట్ కు సమాచారం పంపిన వైనం
- విచారణకు వచ్చే తేదీని తెలియజేస్తానన్న విజయసాయి



మన గళం, అమరావతి : ఏపీ లిక్కర్ స్కామ్ కేసు విచారణకు మాజీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి డుమ్మా కొట్టారు. ఈ ఉదయం 10 గంటలకు సిట్ ముందు విచారణకు విజయసాయి హాజరుకావాల్సి ఉంది. అయితే, ఈరోజు విచారణకు తాను హాజరుకాలేనని సిట్ అధికారులకు విజయ సాయి సమాచారం అందించారు. తనకు ముందుగా నిర్ణయించుకున్న కార్యక్రమాలు ఉన్నందువల్ల విచారణకు హాజరుకాలేక పోతున్నానని... విచారణకు వచ్చే తేదీని తెలియజేస్తానని చెప్పారు. ఈ కేసుకు

2 లో..

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక
మొదటి పేజీ తరువాయి
ఆదివారం
13 - 07 - 2025


# మాట నిలబెట్టుకుంటూ 16వ రోజ్‌గార్ మేళా

ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తూ వచ్చిన రోజ్‌గార్ మేళాలలో 10 లక్షలకు పైగా నియామక పత్రాలను అందజేశారు. 16వ రోజ్‌గార్ మేళాను దేశవ్యాప్తంగా 47 చోట్ల నిర్వహించనున్నారు. కేంద్ర ప్రభుత్వంలో వివిధ మంత్రిత్వ శాఖలు, విభాగాలలో ఈ ఉద్యోగ భర్తీ ఉంటుంది. కొత్తగా ఉద్యోగాల్లో నియామక ప్రక్రియ పూర్తి అయిన వారు రైల్వే శాఖ, హోం శాఖ, తపాలా విభాగం, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, ఆర్థిక సేవల విభాగం, కార్మిక, ఉపాధికల్పన శాఖలతో పాటు ఇతర మంత్రిత్వ శాఖల్లోనూ, విభాగాల్లోనూ చేరనున్నారు.

**– ఒకే రోజు 51 వేల మందికి నియామక పత్రాలు**

ప్రభుత్వంలో వివిధ విభాగాలు, సంస్థల్లో ఉద్యోగాలకు ఎంపికైన 51,000 కు పైగా యువతీయువకులకు ప్రధాని మోదీ నియామక పత్రాలు అందించారు. ఉదయం 11 గంటలకు వర్చువల్ గా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగాలకు ఎంపికైన యువతి, యువకులను ఉద్దేశించి మోదీ ప్రసంగించారు.

# వాళ్ల అరెస్ట్ చూపించలేదు

అణచివేయబడు తున్నాయని దుయ్యబట్టారు. చట్టానికి లోబడి నిరసనలు తెలిపినా అక్రమ కేసులు ఎదుర్కోవాల్సి వస్తోందని జగన్ మండిపడ్డారు. "గుంటూరు మిర్చియార్డులో రైతుల పరామర్శకు వెళ్లినప్పుడు ఒక కేసు పెట్టారు. రామగిరిలో లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లినప్పుడు తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డిపై కేసు పెట్టారు. పొదిలిలో పొగాకు రైతులను పరామర్శించేందుకు వెళితే మూడు కేసులు పెట్టి 15 మందిని అరెస్ట్ చేశారు. పల్నాడులో పోలీసు వేధింపులకు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న నాగమల్లేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళితే ఐదు కేసులు నమోదు చేశారు. 131 మందికి నోటీసులు జారీ చేశారు. సినిమా పోస్టర్ ప్రదర్శించిన యువకుడిని జైల్లో పెట్టారు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బంగారుపాళ్యంలో మామిడి రైతులను పరామర్శించడానికి వెళితే ఐదు కేసులు పెట్టి 20 మందిని కస్టడీలోకి తీసుకున్నారని జగన్ మండిపడ్డారు. వారిని అరెస్ట్ చేసినట్టు చూపించలేదని, కోర్టులో హాజరుపరచలేదని అన్నారు. తన ప్రతి పర్యటనలో అక్రమ కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చెక్ పోస్టులు ఏర్పాటు చేసి రైతులను రానీయకుండా చేస్తున్నారని మండిపడ్డారు. ఇందుకోసం పోలీసు


వ్యవస్థను వాడుకోవడం సరికాదని అన్నారు.

# చత్తీస్‌ఘడ్‌లో లొంగిపోయిన 23 మంది నక్సలైట్లు

ఉన్నారు. పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ బెటాలియన్ నెంబర్ 1లో వాళ్లు ఉంటున్నారు. మావోయిస్టు ఐడియాలజీ, గిరిజనులపై నక్సల్స్ పాల్పడుతున అకృత్యాలను తట్టుకోలేక లొంగిపోయారని సుక్మా ఎస్పీ కిరణ్ చావన్ తెలిపారు. లొంగిపోయిన నక్సల్స్‌లో 9 మంది మహిళలు ఉన్నారు. లోకేశ్ అలియాస్ పొడియం బీమా, రమేశ్ అలియాస్ కల్మా కేసా, కవాసి మాసా, మడ్కమ్ హంగా, నుపు గంగి, పునెం దేవి, పరాస్కి పాండే, మాద్వి జోగా, నుప్పు లచ్చు, పొడియం సుక్రామ్, దుది బీమా.. ప్రతి ఒక్కరిపై 8 లక్షల నజరానా ఉంది. డివిజనల్ కమిటీ సభ్యుడిగా లోకేశ్ ఉన్నాడు. పీఎల్‌ఎల్‌ఏకు చెందిన బెటాలియన్ తగ్గిపోతున్నట్లు పోలీసులు చెప్పారు. సుక్మా–బీజాపూర్ అంతర్ జిల్లా సరిహద్దుల్లో ప్రాబల్యం తగ్గినట్లు ఎస్పీ చావన్ చెప్పారు. నలుగురు నక్సల్ కేడర్‌పై 5 లక్షలు, మరొకరిపై మూడు లక్షలు, మరో ఏడు మందిపై లక్ష చొప్పున నజరానా ఉన్నట్లు చావన్ తెలిపారు.

# శాంతి భద్రతలకు భంగం కలిగిస్తున్న వైసీపీ



ప్రజా అనే చందంగా ఈరోజు రాష్ట్రంలో విపక్ష పార్టీ వైసీపీ పరిస్థితి ఉందని ఎద్దేవా చేశారు. ప్రజలు వైసీపీని ఎప్పుడో చీత్కారించారని అయినా ఆ పార్టీ నేతల్లో మార్పు రావడం లేదని మండిపడ్డారు. జగన్‌కి ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకుండా.. 151 నుంచి 11 సీట్లకు పడిపోతే వారి పరిస్థితి ఇంకా అర్థం కావడం లేదని విమర్శించారు. పదిమంది కలిసి గుంపులుగా వెళ్లి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఏపీలో శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ నేతలు కారకులు అవుతున్నారని మంత్రి బాల వీరాంజనేయ స్వామి మండిపడ్డారు.

**– వైసీపీ నేతలకి ఇంకా బుద్ధి రావడం లేదు: కొనకళ్ల నారాయణ**

గత ఎన్నికల ఫలితాల్లో జగన్ మోహన్ రెడ్డి నిరంకుశ, అవినీతి పరిపాలనకు ప్రజలు గుణపాఠం చెప్పి.. ప్రతిపక్ష హోదా దక్కకుండా.. ఘోరంగా ఓడించారని.. అయినా వారికి బుద్ధి రావడం లేదని ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ విమర్శించారు. ఇవాళ(శనివారం) అమరావతిలోని టీడీపీ కార్యాలయంలో కొనకళ్ల నారాయణ మీడియాతో మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కనీవినీ ఎరుగని రీతిలో కూటమి ప్రభుత్వానికి అత్యంత అధిక మెజార్టీతో అధికారాన్ని ప్రజలు ఇచ్చారని ఉద్ఘాటించారు కొనకళ్ల నారాయణ. వైసీపీ నేతలు ఓడిపోయిన అవమానంతో, అసూయతో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రప్పా.. రప్పా.. చీకట్లో కన్నుకొడితే పని అయిపోవాలని.. తలలు లేచిపోవాలని మాజీ మంత్రి పేర్ని నాని చేసిన వ్యాఖ్యలు దేనికి సంకేతమని ప్రశ్నించారు. మాజీ మంత్రిగా, జిల్లా పార్టీ అధ్యక్షుడిగా ఉన్న పేర్ని నాని ప్రజాస్వామ్యన్ని రక్షించే విధంగా మాట్లాడాలని.. కానీ, హింసను ప్రేరేపించే విధంగా మాట్లాడటం దారుణమని అన్నారు కొనకళ్ల నారాయణ. ఆంధ్రప్రదేశ్‌లో అంబేద్కర్ రాజ్యాంగం నడుస్తోందని చెప్పుకొచ్చారు. సీఎం చంద్రబాబు సారథ్యంలో ఉన్న కూటమి ప్రభుత్వంలో హింసను ఎట్టిపరిస్థితుల్లోనూ ప్రోత్సహించరని స్పష్టం చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో జగన్ రెడ్డి రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తూ.. ఏపీని అవినీతిమయంగా, ఆరాచకంగా మార్చారని ధ్వజమెత్తారు. గతంలో టీడీపీ నాయకులపై, కార్యకర్తలపై వైసీపీ నేతలు దాడులు చేసి, హత్యలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అది వైసీపీ సంస్కృతిని అందుకనే ప్రజలు మీకు తగిన గుణపాఠం చెప్పారని కొనకళ్ల నారాయణ పేర్కొన్నారు.

# అనుమతులు లేకుండా యూనివర్సిటీ ప్రారంభించడం పెద్ద తప్పు



కోసం వెంటనే చర్యలు తీసుకోవా లని డిమాండ్ చేశారు. దీనిపై ఆమె ఎక్స్ లో స్పందించారు. కడప వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ యూనివర్సిటీ విద్యార్థుల పక్షాన సీఓఏ అధికారులను విజయవాడలో కలవడం జరిగింది. గత ప్రభుత్వ హయంలో సీఓఏ అనుమతులు లేకుండా అడ్మిషన్లు చేశారు. ఇప్పుడు విద్యార్థులకు సర్టిఫికెట్లు రావడం లేదు. వందలాది మంది విద్యార్థుల జీవితాలు అగమ్యగోచరంగా మారాయి. సీఓఏ అనుమతులు లేకుండా లైసెన్సులు రావడం లేదు. విద్యార్థులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. ఈ విద్యార్థుల కష్టాలు నేను ప్రత్యక్షంగా చూశా. ఆనాడు అనుమతులు లేకుండా యూనివర్సిటీ ప్రారంభించడం పెద్ద తప్పు. ఈ తప్పు సరిదిద్దాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉంది. రెండేళ్లుగా విద్యార్థులు పోరాటం చేస్తున్నా ఫలితం లేదు. వెంటనే సీఓఏ అనుమతులు తీసుకొని విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరాం. ఢిల్లీ స్థాయిలో సీఓఏను కలుస్తాం అని హెచ్చరించాం. ఒక నెల గడువు ఇచ్చాం. అధికారులు సానుకూలంగా స్పందించారు. ఈ తప్పును సరిద్దుతున్నాం అని హామీ ఇచ్చారు. నెల రోజుల్లో వైఎస్ఆర్ యూనివర్సిటీ విద్యార్థుల సమస్య పరిష్కారం కాకపోతే ఢిల్లీకి వెళతామని కాంగ్రెస్ పార్టీ తరపున హెచ్చరిస్తున్నాం" అని షర్మిల స్పష్టం చేశారు.

# సిట్ విచారణకు డుమ్మా కొట్టిన విజయసాయిరెడ్డి

సంబంధించి ఏప్రిల్ 18న విజయసాయి తొలిసారి సిట్ విచారణకు హాజరయ్యారు. ఆ సందర్భంగా కుంభకోణంలో కీలక సూత్రధారులు, పాత్రధారుల పేర్లను ఆయన వెల్లడించారు. ఇప్పటి వరకు ఈ కేసులో మొత్తం 11 మందిని సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. వీరంతా ప్రస్తుతం రిమాండ్ లో ఉన్నారు. మరోవైపు, ఈ ఉదయం విజయసాయి చేసిన ట్వీట్ వైరల్ గా మారింది. ఎవరైతే కర్మను చేస్తారో వారు అనుభవించక తప్పదు అనేవిధంగా భగవద్గీత శ్లోకాన్ని ఆయన పోస్ట్ చేశారు.

# జనసేన ఇన్‌చార్జ్ వినుత దంపతులు అరెస్ట్



మన గళం, తిరుపతి జిల్లా శ్రీకాళహస్తికి చెందిన యువకుడి హత్య చెన్నైలో కలకలం రేపింది. చెన్నైలోని కూవంనదిలో లభించిన శ్రీకాళహస్తి యువకుడి మృతదేహంపై ఆరా తీసిన పోలీసులు జనసేన నేతల హస్తం ఉన్నట్లు గుర్తించారు. శ్రీకాళహస్తి మండలం బక్కిసంపాలెం చెందిన శ్రీనివాసులు అలియాస్ రాయుడు అనే యువకుడిగా గుర్తించిన తమిళనాడు పోలీసులు. శ్రీకాళహస్తి జనసేన ఇన్చార్జ్ కోటా వినూత వద్ద డ్రైవర్‌గా పని చేస్తున్న రాయుడుగా తేల్చారు. గత కొన్నేళ్లుగా జనసేన ఇన్‌ఛార్జ్ కోటా వినూత, ఆమె భర్త చంద్రబాబు వద్ద డ్రైవర్‌గా పని చేస్తున్న రాయుడు ప్రవర్తన బాగా లేకపోవడంతో తొలగించాల్సి వచ్చింది. ఈ మేరకు గత జూన్ 21 నుంచి డ్రైవర్ రాయుడును విధుల నుంచి తొలగించినట్లు వినూత దంపతులు సోషల్ మీడియాలో పోస్టులు కూడా పెట్టారు. ఈ నేపథ్యంలోనే రాయుడు అదృశ్యం అయ్యాడు.


ఆ తర్వాత చెన్నైలో రాయుడు డెడ్ బాడీ వెలుగు చూసింది. ఈ కేసులో అనుమానితులుగా 5 మంది నిందితులను అదుపులో తీసుకున్న పోలీసులు చెన్నై మింట్ పరిధిలోని సెవెల్ హిల్స్ పీఎస్‌కు తరలించారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో శ్రీకాళహస్తి జనసేన పార్టీ ఇన్‌చార్జ్ వినూత, ఆమె భర్త చంద్రబాబు ఉన్నారు. ఈనెల 8న చెన్నైలోని కూవంనది ఫోర్ట్ క్రాస్‌లోని ఎంఎస్ నగర్ హౌసింగ్ బోర్డు వెనుక రాయుడు డెడ్‌బాడీని పడేసిన నిందితులను సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా గుర్తించారు. హత్య జరిగినట్లు భావించారు. నిందితుల్లో శ్రీకాళహస్తికి చెందిన శివకుమార్, గోపి, దాసర్‌లు కూడా ఉన్నారు. హత్యకు గల కారణాలపై ఆరా తీస్తున్న పోలీసులు.. నిందితులను శ్రీకాళహస్తి తీసుకొచ్చి విచారిస్తున్నారు.

– పార్టీ నుంచి బహిష్కరించిన జనసేన

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి జనసేన ఇంచార్జ్ వినూత కోటపై వేటు పడింది. జనసేన పార్టీ నుంచి బహిష్కరిస్తూ అధిష్టానం లేఖ విడుదల చేసింది. గత కొంతకాలంగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా, పార్టీ విధివిధానాలకు భిన్నంగా వ్యవహరిస్తున్నట్టు లేఖలో పేర్కొన్న జనసేన అధిష్టానం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. చెన్నైలో జరిగిన హత్య కేసు వినూతపై నమోదు కావడంతో హైకమాండ్ చర్యలు చేపట్టింది.

## నా కుమారుడు అమెరికా ప్రెసిడెంట్

# కావాలనేది నా కోరిక



చేయబోతున్నారు. తన వ్యాపార భాగస్వామి తలాల్ అబ్దో మెహదీని 2017లో ఆమె హత్య చేశారు. 2020లో ఆమెకు ఉరిశిక్ష విధించారు. ఫైనల్ అప్పీల్ 2023లో రిజెక్ట్ అయింది. ఆమెకు క్షమాభిక్షను ప్రసాదించాలని పాల్ కోరారు. నిమిష ప్రియకు క్షమాభిక్ష పెట్టాలని యెమెన్ ప్రధానికి లేఖ రాశానని పాల్ తెలిపారు. ప్రియ ఎన్నో కష్టాలు పడిందని... ఆమె బిజినెస్ పార్ట్ నర్ ఆమెకు నరకం చూపించాడని చెప్పారు. ఆయన నుంచి ఎలా తప్పించుకోవాలో అర్థం కాక ఆయనను హత్య చేసిందని... ఆమె చేసిన హత్యను ఖండిస్తున్నానని... కానీ, ఆమెకు క్షమాభిక్ష పెట్టాలని కోరారు. ఆమెకు క్షమాభిక్ష పెడితే యెమెన్ ప్రెసిడెంట్ ని నోబెల్ శాంతి బహుమతికి నామినేట్ చేస్తామని చెప్పారు. యెమెన్ లో మహిళలకు రక్షణ లేదని విమర్శించారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలతో

# దెబ్బతిన్న తిరుపతి ప్రజల మనోభావాలు

మన గళం, తిరుమల : కేంద్ర మంత్రి బండి సంజయ్ నిన్న తిరుమలలో చేసిన వ్యాఖ్యలను టీటీడీ మాజీ చైర్మన్ కరుణాకర్ రెడ్డి తప్పుబట్టారు. ఆయన వ్యాఖ్యలతో తిరుపతి ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. టీటీడీలో వెయ్యిమంది అన్యమతస్థులు ఉన్నారని, వారిని వెంటనే తొలగించాలని కేంద్ర మంత్రి వ్యాఖ్యనించారు. బోర్డులో 22 మంది అన్యమతస్తులైన ఉద్యోగులు ఉన్నారని వారిని బదిలీ చేస్తున్నట్లు గతంలోనే టీటీడీ ప్రకటించిందని గుర్తు చేశారు. అయితే మంత్రి వెయ్యి మంది అని ఎలా అంటారని ప్రశ్నించారు. కేంద్ర మంత్రిగా ఉండి ఇలా ప్రకటన చేశారంటే ఆయన వద్ద ఏమైనా నివేదిక ఉందా తెలియజేయాలని డిమాండ్ చేశారు. అసలు తిరుమలపై ఇంత పెద్ద నింద ఎలా వేస్తారని మండిపడ్డారు. కేంద్ర మంత్రి ప్రకటనపై పవన్ కల్యాణ్ సహా కూటమి నాయకులు ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. బండి సంజయ్ ప్రకటన శ్రీవారి ఆలయంపై జరిగిన దాడిగానే పరిగణిస్తున్నామని తెలిపారు.



మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

## పల్లె నిద్రలో పోలీసుల పాత్ర..అమోఘం





మన గళం,కర్నూలు క్రైం : జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలతో కర్నూలు పోలీస్సు యంత్రాంగం రాత్రి బస (పల్లె నిద్ర) కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పోలీసు అధికారులు ఆ,యా సమస్యాత్మక గ్రామాల్లో జిల్లా వ్యాప్తంగా ప్రతి రోజు 6 గ్రామాల్లో ఈ రాత్రి బస ( పల్లె నిద్ర) కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు గ్రామస్తులతో మాట్లాడి ప్రస్తుత పరిస్థితులపై ఆరా తీస్తున్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని, ఎవరైనా గొడవలకు పాల్పడినా, అసాంఘిక కార్యకలాపాల జోలికెళ్లినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. డబ్బులు ఇస్తే ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పే దళారుల మాటలు నమ్మకూడదని, మహిళలు, బాలబాలికల పై జరిగే నేరాల గురించి , సైబర్ మోసాల బారిన పడకూడదని, అపరిచితుల కాల్స్ మరియు లింకులు క్లిక్ చేయరాదని, బ్యాంకు ఖాతాల ఓటిపిలు ఎవరికి చెప్పకూడదని, రోడ్డు ప్రమాదాల గురించి ప్రజలకు అవగాహన చేస్తున్నారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే 1930 కి కాల్ చేసి సమాచారం అందించాలని ప్రజలకు అవగాహన చేస్తున్నారు. ద్విచక్ర వాహనం నడిపే సమయంలో ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అవగాహన కల్పిస్తున్నారు. వాహనాలు నడిపే సమయంలో మీ పై మీ కుటుంబ సభ్యులు ఆధారపడి ఉన్నారన్న విషయాన్ని గుర్తుంచుకుని రోడ్డు భద్రతా నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ప్రజలకు అవగాహన చేస్తున్నారు. గ్రామాల్లో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చూసుకునే భాద్యత పోలీసు అధికారులకు ఉంటుందని, అందుకోసం గ్రామాలలోని ప్రజలు తమ వంతు భాద్యతగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు గ్రామాలలోని యువత, ప్రజలు పోలీసులకు సహకరించాలని తెలియజేస్తున్నారు. అదేవిధంగా యువత చెడు వ్యాసనాలకు లోను కాకుండా కుటుంబాలకు తోడుగా ఉండాలని తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమాల్లో పోలీసు అధికారులు, గ్రామాల్లోని ప్రజలు యువత, తదితరులు పాల్గొన్నారు.

## మీరు జైల్ రెడీ చేసుకోండి మేము బెయిల్ రెడీ చేసుకుంటాం..చల్లా విఘ్నేశ్వర రెడ్డి.




మన గళం బనగానపల్లి : మీరు జైల్ రెడీ చేసుకోండి మేము బెయిల్ రెడీ చేసుకుంటాం అని నంద్యాల వైఎస్ఆర్సిపి యువ నాయకుడు చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి శనివారం అన్నారు. బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్న విఘ్నేశ్వర రెడ్డి మాట్లాడుతూ కాటసాని కుటుంబం చల్లా కుటుంబం వేరు వేరు కాదని మేమంతా ఎప్పుడు ఒక్కటే అని అన్నారు. మీరు ఎన్ని కేసులు పెట్టినా మేము వెనకాడబోమని పార్టీని విడమని అన్నారు. కార్యకర్తల కు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## మధ్యవర్తిత్వం పై వారోత్సవాలు




మన గళం,కర్నూలు లీగల్ : సుప్రీంకోర్ట్ మధ్యవర్తిత్వ విభాగం సూచనలు, రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి ఆదేశాల మేరకు శనివారం స్థానిక జడ్పీ కార్యాలయం లో లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ డిప్యూటీ శివరాం, శిక్షణ పొందిన మీడియేటర్స్ డాక్టర్ రాయపాటి శ్రీనివాసులు, ప్రసాదు మధ్యవర్తిత్వం పై ప్రజలకు అవగాహన కలిగించారు. మీడియేషన్ వలన కలిగే లాభాలు ,అలాగే మీడియేషన్ ఉపయోగించి కేసులను త్వరగా ఎలా పరిష్కరిస్తారో ప్రజలకు తెలిపారు. ఈ మీడియేషన్ ప్రక్రియ లో సమయం వృధా కాదు, డబ్బు వృధా కాదని చెప్పారు. ఈ మీడియేషన్ వల్ల కేసులు త్వరితగతిన పరిష్కారమవుతాయన్నారు. ఈ సమావేశంలో ట్రైనీ న్యాయ వాదులు, బాలాజి, సుమలత, వినోద్ కుమార్, న్యాయవాది ప్రేమ్ కుమార్, ప్యారా లీగల్ వాలంటీర్ మధు సూదన్, తదితరులు పాల్గొన్నారు.

## మర్యాద పూర్వక భేటీ



మన గళం,కర్నూలు నగరపాలక సంస్థ : కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన పి.విశ్వనాథ్ ప్రజాప్రతినిధులతో మర్యాదపూర్వక భేటీలు నిర్వహిస్తున్నారు. తాజాగా శనివారం పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డిని ఆమె క్యాంపు కార్యాలయంలో కలిసి, పుష్పగుచ్ఛాన్ని అందజేశారు.

## ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల తనిఖీ చేపట్టాలి

మనగళం, కర్నూలు సిటీ: ఆర్టీఈ విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేస్తున్న ప్రవేట్ పాఠశాలల పై చర్యలు తీసుకోవాలని రాయలసీమ విద్యార్థి సంఘాల జేఏసీ నాయకులు కోనేటి వెంకటేశ్వర్లు, పగడాల ఆనంద్ బాబు, ఎద్దుపెంట అంజి, బాలక్రిష్ణ వాల్మీకి, ఎం హరి క్రిష్ణ, కిరణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం జిల్లా విద్యా శాఖ అధికారి శామ్యూల్ పాల్ కు వారు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్ -2009 నిబంధనలను అనుగుణంగా ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో 25% ఉచిత విద్య అమలులో నిర్లక్ష్యం వహించిన మండల విద్యా శాఖ అధికారుల పైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కల్లూరు మండల పరిధిలో 6 పాఠశాలలు, కర్నూలు మండల పరిధిలో 4 పాఠశాలలు అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నరన్నారు. అలాగే మరి కొన్ని పాఠశాలలు కేవలం 1 నుండి 7 తరగతులు వరకు మాత్రమే అనుమతులు తీసుకొని 10వ తరగతి వరకు క్లాసులు నిర్వహిస్తున్నారని డీఇఓకు ఫిర్యాదు చేశారు.



## ఘనంగా డివైఎఫ్ఐ జిల్లా మహాసభలు




మనగళం, కర్నూలు సిటీ: డివైఎఫ్ఐ 19వ జిల్లా మహాసభలు కర్నూలు నగరంలో ఘనంగా జరిగాయి. మహాసభలు ప్రారంభ సూచికగా జిల్లా అధ్యక్షుడు రాఘవేంద్ర జెండావిష్కరణ చేశారు. అనంతరం జరిగిన ప్రతినిధుల సభలో ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ శంకర్ శర్మ డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి రామన్న మాట్లాడారు. ప్రస్తుత రాజకీయ నాయకులు యువతను సమస్యలు మీద ఆలోచించకుండా పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారని, అప్రమత్తంగా మెలగాలని సూచించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు నిరుద్యోగులను ఆదుకోవడంలో విఫలం చెందాయని వియర్శించారు. కేంద్రంలో పది లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నప్పటికీ భర్తీ చేయకుండా యువత భవిష్యత్తుతో బిజెపి ప్రభుత్వం ఆటలాడుతుందన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని బిజెపి మోసం చేసిందన్నారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం 20 లక్షల ఉద్యోగాలు సృష్టించడమే లక్ష్యం అని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు లక్షల ఉద్యోగాలు ఊడగొట్టిందని విమర్శించారు. సంవత్సర కాలం పూర్తయినప్పటికీ నిరుద్యోగ భృతి అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కర్నూలు జిల్లా రాష్ట్రంలో అత్యంత వెనకబడిన జిల్లాగా వలసలతో నిత్యం కరువుతో ఉందని అన్నారు. డివైఎఫ్ఐ జిల్లా మహాసభలలో నిరుద్యోగ సమస్య పరిష్కారానికి, ప్రాజెక్టుల నిర్మాణం, పరిశ్రమల స్థాపన కోసం తీర్మానాలు చేయబోతున్నామని, భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. మహాసభలలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు వీరేష్, మైనా హుస్సేన్ బాషా, దాసు, సురేష్, శిరీష, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్మార్ట్ మీటర్ల ఏర్పాటను విరమించుకోవాలి

మనగళం, కర్నూలు టౌన్ : స్మార్ట్ మీటర్ల ఏర్పాటను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు కె సుధాకరప్ప, ల్లూరు కార్యదర్శి జె శ్రీనివాసులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం కల్లూరు పరిధిలోని 33 వార్డులో సిపిఎం నాయకులు పర్యటించారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటుతో కలిగే భారాన్ని ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో స్మార్ట్ మీటర్లు బిగిస్తే పగలగొట్టమని ప్రజలకు పిలుపు ఇచ్చిన నారా లోకేష్ ఇప్పుడు ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు. ఆదానితో కుదుర్చుకున్న స్మార్ట్ మీటర్ల ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 14వ తేదీన బళ్లారి చౌరస్తాలోని కరెంట్ ఆఫీస్ దగ్గర చేపట్టనున్న ధర్నాను విజయవంతం చేయాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు.




## అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి



మనగళం, కర్నూలు కార్పొరేషన్: నగరంలో వివిధ దశల్లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తి చేయాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన పలు ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు, 5వ శానిటేషన్ డివిజన్ కార్యాలయం, గడియారం ఆసుపత్రి, పాత తుంగభద్ర పంప్ హౌస్, వాహనాల మరమ్మత్తుల షెడ్ ను పరిశీలించరు. అదేవిధంగా గార్గేయపురం డంప్ యార్డులో బయోమైనింగ్, శునకాల సంతాన నియంత్రణ కేంద్రాన్ని పరిశీలించారు. ఆయా పనులను ఏయే దశలో ఉన్నాయని, వాటి పురోగతిపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పురోగతిలో ఉన్న పనులను పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు త్వరితగతిన తీసుకోవాలని, జాప్యం తగదని సూచించారు. పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, తాగునీటి సరఫరా మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టాలన్నారు. గడియారం ఆసుపత్రి ఆధునికీకరణ పనులు, బయో మైనింగ్, శునకాల సంతాన నియంత్రణ ఆపరేషన్లు మరింత వేగవంతం చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి



మనగళం, కర్నూలు టౌన్: భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డునుపునరుద్ధరించాలని భవన్ నిర్మాణ కార్మిక సంఘం నగర కార్యదర్శి ఆర్ నరసింహులు, పెయింటర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు మాబాషా డిమాండ్ చేశారు. కర్నూలు నగరంలోని ఇందిరాగాంధీ నగర్ లో శనివారం నిర్వహించిన కార్మికుల విస్తృతస్థాయి సమావేశంలో వారు మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికులు అందమైన నగరాలను సృష్టించడంలో తమ శ్రమ శక్తిని ఉపయోగిస్తున్నారన్నారు. సుందర నగరాలను సృష్టిస్తున్న ప్రతిభ కలిగిన శిల్పకారులను ప్రభుత్వం గుర్తించడం లేదని, దీంతో వలస వెళ్లి జీవనం గడపాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును వైయస్సార్ ప్రభుత్వం నిలుపుదల చేసిందని గుర్తు చేశారు. ఎన్నికల ముందు తెలుగుదేశం ప్రభుత్వం మేము అధికారంలోకి వస్తే సంక్షేమ బోర్డును పున ప్రారంభిస్తామని చెప్పిని కూటమి నేతలు సైతం మాట తప్పుతున్నారని విమర్శించారు. జులై 13న ఆదివారము ఉదయం 10 గంటలకు కేకే భవన్ నందు నిర్వహించే భవన నిర్మాణ కార్మికుల సంఘం మూడవ నగర మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం భవన నిర్మాణ సంఘం వార్డు కమిటీ నూతన కమిటీ 15 మందితో ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా మద్దిలేటి, అధ్యక్షుడిగా చిన్న, కార్యదర్శిగా వాజీద్, ఉపాధ్యక్షులుగా తిరుపాలు, ఆదినారాయణ, సహాయ కార్యదర్శిగా రంగన్న, సయ్యద్, కోశాధికారిగా మధు, కమిటీ సభ్యులు నారాయణ సుదర్శనం శ్రీను సుంకన్న రహమతుల్లా బాబు నాగరాజు పెద్ద రంగడుని ఎన్నుకున్నారు.

## సమస్యలు పరిష్కరించాలి




మనగళం, కర్నూలు టౌన్ : భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు అధ్యక్ష, కార్యదర్శులు పి. గోవిందు, బి. రాముడు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కాజా పాషా డిమాండ్ చేశారు. ఆంధ్ర ప్రదేశ్ బిల్డింగ్ వర్కర్స్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) జనరల్ బాడీ సమావేశం మహమ్మద్ హుస్సేన్ అధ్యక్షతన పెద్ద పార్కులో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బిల్డింగ్ వర్కర్స్ పట్ల నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆరోపించారు. దేశవ్యాప్తంగా సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి, నిధులు కేటాయించి, బిల్డింగ్ వర్కర్స్ ను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఖాజా హుస్సేన్, ఇస్మాయిల్, నాగరాజు, ఖాదర్ వలీ, బీరప్ప, ఈరన్న, టైగర్ కాజా, వెంకట్ రాముడు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున భవన నిర్మాణ కార్మికులు సమావేశంలో పాల్గొన్నారు.

# బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ క్యూఆర్ కోడ్ పోస్టర్ ను విడుదల చేసిన బనగానపల్లె మాజీ శాసనసభ్యుడు కాటసాని రామిరెడ్డి.

మన గళం బనగానపల్లి : బాబు షూరిటీ మోసం గ్యారంటీ క్యూఆర్ కోడ్ పోస్టర్ ను బనగానపల్లె మాజీ శాసనసభ్యుడు కాటసాని రామిరెడ్డి ఆవిష్కరించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా వైయస్సార్ పార్టీ అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి ,జిల్లా పార్టీ పరిశీలకురాలు ఎమ్మెల్సీ కల్పలతా రెడ్డి ,జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ,రాష్ట్ర వైయస్సార్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కాటసాని ఓబుల్ రెడ్డి , నియోజకవర్గ వైఎస్ఆర్ పార్టీ నాయకులు కాటసాని ప్రసాద్ రెడ్డి , చల్ల విగ్నేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ బనగానపల్లె నియోజకవర్గంలో %దీజజీ=% టాక్స్ ను వసూలు చేస్తున్నడు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అరాచకాలు సృష్టిస్తున్నరు. అధికారంలోకి వచ్చాకా రెడ్ బుక్ రాజ్యాంగం పేరుతో అక్రమంగా జైళ్లకు పంపిస్తుంది ఈ కూటమి ప్రభుత్వం. ఎటువంటి సంబంధంలేని మైనారిటీ లను సైతం అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించిన ఘనత మంత్రి బిసి జనార్దన్ రెడ్డిది. వైయస్సార్ పార్టీ ముస్లిం మైనారిటీ నాయకుడు ఇంట్లో పెళ్లి జరిగితే పెళ్లి ఇంటికి వెళ్లి టీడీపీ అనుచరులు దాడులు చేసిన ఘనత ఈ టిడిపి ప్రభుత్వానిదే. సూపర్ సిక్స్ పథకాలంటు ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారు. మళ్ళీ అధికారం మనదే జగనన్న 2.0 ను కూటమి నాయకులు



చవి చూస్తారు. కూటమి నాయకులకు వత్తాసు పలుకుతున్న అధికారులు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. వైయస్సార్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఎవరు అధైర్య పడొద్దు. వైయస్సార్ పార్టీ ప్రతి ఒక్క కార్యకర్తగా అండగా ఉంటుంది అని భరోసా ఇచ్చారు.

# టిడిపి పట్టణ ఇన్చార్జిలతో సమావేశం నిర్వహించిన రాష్ట్ర కార్యదర్శి ఫణిరాజ్

మన గళండోన్ డోన్ పట్టణంలోని తారక రామనగర్ సమీపంలో ఉన్నటువంటి టిడిపి పార్టీ కార్యాలయంలో ఈరోజు శనివారం %మీూా% కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు గౌరవ రాష్ట్ర కార్యదర్శి కోట్రికె ఫణిరాజ్ ఆధ్వర్యంలో డోర్ టు డోర్ సుపరి పాలనలో తొలి అడుగు భాగంగా తెలుగు దేశం పార్టీ ఆఫీస్ నందు డోన్ పట్టణ క్లస్టర్ మరియు యూనిట్ మరియు బూత్ ఇంచార్జ్ లతో మరియు కార్యకర్తలకు,నాయకులకు, సమావేశం నిర్వహించి డోర్ టు డోర్ విధి విధానాలు గురించి చెప్పడం జరిగింది. కార్యక్రమం లో.రాఘవేంద్ర లక్కసాగరం విజయ్ కుమార్ రెడ్డి డోన్ పట్టణ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.





# చంద్రబాబు అంటేనే... మోసం

మనగళం, బనగానపల్లె : సీఎం చంద్రబాబు అంటేనే మోసం అని అర్థమని, అధికారం చేపట్టి ఏడాది పూర్తయినా ప్రజలకు చేసిందేమీ లేదని వైసీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, నంద్యాల పార్లమెంట్ పరిశీలకురాలు ఎమ్మెల్సీ కల్పలత రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి విమర్శించారు. "బాబు షూరిటీ మోసం గ్యారెంటీ" కార్యక్రమంలో భాగంగా శనివారం బనగానపల్లె నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ముందుగా మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మాటలతో మభ్యపెట్టడం చంద్రబాబు నైజమని, గత ఎన్నికల్లో హామీలు గుప్పించి గద్దెనెక్కి అన్నివర్గాలను మోసం చేశారని ధ్వమజెత్తారు. నాయకులు గ్రామాల్లో పర్యటించి బాబు మోసాలను ప్రజలకు వివరించి చైతన్య పరచాలని సూచించారు. క్యూఆర్ కోడ్ను స్కాన్ చేస్తే... చంద్రబాబు చేసిన మోసాలు తెలుస్తాయని, ఈ విషయాన్ని ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలన్నారు. ఎన్ని హామీ ఇచ్చారు ... ఏ రేంజ్ లో ప్రజలకు మభ్యపెట్టారని విషయాలు తెలుస్తాయన్నారు. కార్యక్రమంలో వైసీపీ నేతలు కాటసాని ప్రసాద్ రెడ్డి, చల్లా విఘ్నేశ్వర రెడ్డి, కాటసాని ఓబుల్ రెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.






# కాంగ్రెస్ బలోపేతానికి పాటుపడాలి

మనగళం, కర్నూలు సిటీ: కాంగ్రెస్ పార్టీ బలో పేతానికి నాయకులు, కార్యకర్తలు అంకితభావంతో పాటుపడాలని మాజీ ఎమ్మెల్సీ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎం సుధాకర్ బాబు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో శనివారం నిర్వహించిన సమావేశంలో కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 40వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా సయ్యద్ మాసూమ్ పిర్ ఖాద్రిని నియమించారు. కోడుమూరు కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త అనంతరత్నం మాదిగ ఆధ్వర్యం లో మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు, కర్నూల్ సిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ జిలాని బాషా చేతుల మీదుగా నియమాక పత్రం అందించారు. ఈ సందర్భంగా సుధాకర్ బాబు మాట్లాడుతూ వైయస్ షర్మిలమ్మ నాయకత్వంలో మనమందరము పార్టీని బలోపేతం చేయాలని, ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వంపై నిరంతరం పోరాడాలన్నారు. కార్యక్రమంలో ఐ న్ టియు సి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ముర్షిద్ పీర్ ఖాద్రి, నాయకులు షేక్ మాలిక్ బాషా, సుంకన్న, జాన్ సదానందం, గోవిందు తదితరులు పాల్గొన్నారు.




# ప్రమాదాల నియంత్రణే లక్ష్యం





మనగళం, కర్నూలు క్రైం: ప్రమాదాల నియంత్రణే లక్ష్యంగా పోలీసులు పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నారు. కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ శ్రీ కోయ ప్రవీణ్, జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు శనివారం పోలీసులు తనిఖీలు చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా తనిఖీలు చేపట్టిన పోలీసులు రోడ్డు భద్రతపై వాహనచోదకులకు సూచనలు చేశారు. ట్రాఫిక్ నిబంధనలపై సమావేశాలు నిర్వహించారు. బైక్లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించాలన్నారు. ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్లకూడదని సూచించారు. డ్రంకెన్ డ్రైవ్ చేయరాదన్నారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని, ప్రతిఒక్కరూ సహకరించాలని పోలీసులు కోరారు.

# స్మార్ట్ మీటర్ల పై పోరుబాట

మనగళం, కర్నూలు టౌన్ : స్మార్ట్ మీటర్ల ఏర్పాటను వ్యతిరేకిస్తూ కర్నూల్ నగరంలో బాపూజీ నగర్, కేఎన్ఆర్ గార్డెన్, ఎర్ర మసీద్ ప్రాంతంలో సిపిఎం నాయకులు పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటతో కలిగి నష్టాలను ప్రజలకు నాయకులు వివరించారు. స్మార్ట్ మీటర్లు మాకొద్దు అంటూ జూలై 14న విద్యుత్ సౌదా ముందు జరుగు ముట్టడి కార్యక్రమానికి ప్రజలు అర్జీలతో పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వం పై నిరసన తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం ఓల్డ్ సిటీ కార్యదర్శి ఎం రాజశేఖర్, సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు డి అబ్దుల్ దేశాయ్ మాట్లాడారు. ప్రభుత్వాలు మారిన పాలసీలు మారడం లేదని, గత ప్రభుత్వ నిర్ణయాలను తూచా తప్పకుండా కూటమి ప్రభుత్వం అమలు చేస్తా ఉందని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు రాంబాబు, గిడ్డయ్య, మద్దిలేటి, బజారి, రవి తదితరులు పాల్గొన్నారు.

# కోడుమూరు గవర్నమెంట్ హాస్పిటల్ నందు మొక్కలు నాటిన సిబ్బంది



మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా కోడుమూరు స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ నందు సిబ్బంది సూపర్డెంట్ డాక్టర్ నాగరాజు ఆదేశాల మేరకు డాక్టర్ శ్రీహరి ఆధ్వర్యంలో హాస్పిటల్ ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీహరి మాట్లాడుతూ మొక్కలను మనము సంరక్షిస్తే అవి మనలను కాపాడుతాయని వెల్లడించారు. స్వచ్ఛమైన ఆక్సిజన్ ను అందించడంలో మొక్కలు సహాయపడతావని వివరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ నర్స్ లక్ష్మి, 108 రాజు, హంపయ్య తదితరులు పాల్గొన్నారు

# నిరుపయోగం !



మనగళం, కర్నూలు క్రైం: పాదచారుల రక్షణ కోసం నిర్మించిన ఫుటోవర్ బ్రిడ్జీలు ఇప్పుడు జనావాసాలకి భద్రత కలిగించడానికన్నా అలంకార ప్రాయంగా నిలిచిపోయాయి. పూర్తి నిరుపయోగంగా మారాయి. ప్రభుత్వ ఆసుపత్రి గేట్ ఎదురుగా ఒకటి, కొత్త బస్టాండ్ వద్ద మరొకటి ఉన్నప్పటికీ వాటిని వినియోగించే వారు అరుదుగా కనపడుతున్నారు. అధికంగా రద్దీ ఉన్న వీధుల్లో రోడ్డు దాటి ప్రమాదకరంగా పరుగులు పెట్టే పరిస్థితి ఇంకా కొనసాగుతూనే ఉంది. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వద్ద ఉన్న ఫుటోవర్ బ్రిడ్జి పూర్తిగా నిరుపయోగంగా ఉంది. బయటనుంచి వచ్చిన రోగుల బంధువులు, సిబ్బంది కిందగానే రోడ్డు దాటి వెళు న్నారు. ఆ బ్రిడ్జిని ఎక్కేందుకు ఎవరూ ప్రయత్నించడం లేదు. గతంలో ఈ బ్రిడ్జి మీద రాత్రి అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని పైన ఒక ద్వారాన్ని ఏర్పాటు చేశారు. కేవలం యాడ్స్ కోసమే ఈ ఫుటోవర్ బ్రిడ్జి పనికి వస్తుంది తప్ప ప్రజలకు ఎటువంటి ఉపయోగం లేదు.

– కొత్త బస్టాండ్ వద్ద ప్రజల అసహనం

కొత్త బస్టాండ్ వద్ద ఏర్పాటుచేసిన ఫుటోవర్ బ్రిడ్జి నిత్యం రద్దీగా ఉండే ప్రాంతం అయినప్పటికీ, ప్రయాణికులు వాడకపోవడం గమనార్హం. బస్టాండ్ నుంచి బయటకు వచ్చే వారు నేరుగా రోడ్డు మీదకు వెళ్లిపోతున్నారు. ట్రాఫిక్ అంతరాయమవుతుంది. అప్పుడప్పుడు ప్రమాదాలు సంభవించే పరిస్థితి ఏర్పడుతోంది.

– బాధ్యత లేని ప్రణాళికల ఫలితం

"ఇవి శాశ్వత వినియోగం కోసం కాదనిపిస్తోంది. ప్రజలు వాడకపోతే, ఇలాంటి మౌలిక సదుపాయాల నిర్మాణం అర్థహీనంగా మారుతుంది. ఇది ప్రజాధనానికి తూటా వేషయం" అని నగరానికి చెందిన ఓ సామాజిక కార్యకర్త పేర్కొన్నారు.

– పరిష్కార మార్గాలేంటి?

పౌర సంఘాలు, ట్రాఫిక్ పోలీసులు, మునిసిపల్ అధికారుల పరస్పర సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. సీసీ కెమెరాలు, హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయాలి. అవసరమైతే వాడకాన్ని తప్పనిసరిగా చేసేందుకు నిబంధనలు తీసుకురావాలి. లేదంటే వేగంగా విస్తరిస్తున్న ట్రాఫిక్ దృష్ట్య వాటిని తొలగించి రోడ్డు విస్తరణ పనులు చేపడితే కనీసం ట్రాఫిక్ సమస్యలు తీరుతాయని వాహనదారులు అభిప్రాయపడుతున్నారు. ఫుటోవర్ బ్రిడ్జులున్నా ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడేలా చేయడం అధికారుల బాధ్యతా రాహిత్యాన్ని సూచిస్తోంది. అవగాహన పెంపొందించడమే ఈ సమస్యకు పరిష్కారం. లేదంటే శాశ్వతంగా తొలగించి ఉపయోగ పడే చోటు వాటిని పునరుద్ధరణ చేయడం ఉత్తమం అని ప్రజలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.




**– ఫుటోవర్ బ్రిడ్జీలు ఉన్నా ... వాడేవారేరీ**
**– ప్రజాధనం వృథా**
**– అలంకారప్రాయంగా కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి, కొత్త బస్టాండ్ బ్రిడ్జీలు**

# 42వ వార్డులో తొలి అడుగు

మనగళం, కర్నూలు సిటీ: కర్నూలు నగర పరిధిలోని 42వ వార్డులో శనివారం వార్డు టీడీపీ ఇంచార్జీ తమ్మారెడ్డి ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుడా చైర్మన్ సోమిశెట్టి వేంకటేశ్వర్లు హాజరయ్యారు. కర్నూలు నగర అధ్యక్షుడు నంద్యాల నాగేంద్ర, నాయకులు సోమిశెట్టి నవీన్, సత్రం రామకృష్ణ, వలీ, సురేఖ, విజయ భారతి, షేక్ హనీముణ్ణి తదితరులతో కలిసి వార్డులో సోమిశెట్టి పర్యటించారు. ఏడాది పాలనలో కూటమి సర్కార్ చేసిన అభివ%-%ద్ధి, అమలు చేసిన పథకాలను ఆయన ప్రజలకు వివరించారు.



# సంపాదకీయం

సోషలిజం, సెక్యులరిజం పదాల అర్థమెంటో తెలుసా?

"సోషలిస్టు, సెక్యులర్ అనే పదాలు దేనికి ప్రతీక వాటివల్ల ఎవరికైనా అర్హతకు మించిన లబ్ధి జరుగుతుందా? రాజ్యాంగ పీఠికలో సోషలిస్టు, సెక్యులర్ అనే పదాలు ఉండాల్సిన అవసరం లేదు" ఇటీవల కాలంలో మనువాద అనుయాయుల నుంచి ఇలాంటి చర్చ ఎక్కువైంది. ఇంత రాద్ధాంతం జరుగుతుంటే దాన్ని బలపరుస్తున్న వారంతా సోషలిస్టు, సెక్యులర్ అనే పదాల అర్థాలు తెలిసిన వారేనా? సెక్యులర్ అంటే "ముస్లిం మతానికి ప్రాధాన్యత నివ్వడం" లేదా "ఇతర మతాలను హిందూ మతంతో సమానంగా భావించడం", సోషలిజం అంటే "ఉన్న వాళ్లది లాక్కెళ్లి పేదవాళ్లకు పంచిపెట్టడం" వంటి అవగాహనా రాహిత్యంలోని అక్కసు మాత్రమే. ఇలా తమ కాళ్లను తామే నరుక్కునే స్థితిలోకి పడిపోతుండటం చాలా బాధాకరం. సామ్యవాదం, సెక్యులరిజం అనే పదాలు బాధ్యతను నెరవేర్చడానికి తీసుకున్న ప్రమాణాలు మాత్రమే. పరిపాలనలో ఇలాంటి రాతపూర్వక ప్రతిజ్ఞ కూడా లేకుంటే పాలకవర్గాలు ఇష్టారీతినా చెలరేగిపోవా? ఒక్కమాటలో చెప్పాలంటే ఆధిపత్యం లేనివాదమే సామ్యవాదం. పక్షపాతం లేని ప్రయాణమే సెక్యులరిజం. సెక్యులరిజం అంటే? "పరిపాలనలో మతం జోక్యం చేసుకోరాదు, మత వ్యవహారాల్లో పాలకులు జోక్యం చేసుకోరాదు" అని కదా నిజమైన అర్థం. అధికారిక జీవితంలో వ్యక్తిగత ప్రాథమ్యాలు ఉండకూడదు, వ్యక్తిగత ఆచార వ్యవహారాలపై రాజ్యము లేదా పాలనా సంబంధిత నిబంధనలు ఉండరాదు. ప్రజాస్వామ్య దేశంలో ఇది సహజం అమలవుతుంది. దేశంలోని వివిధ మతాల ప్రజలు, ఆయా మతాలు విభిన్నమైన సంస్కృతులను పాటిస్తారు. ఇస్లాం క్రైస్తవ బౌద్ధ, హిందూ మతాల్లోని అనేక సంప్రదాయాలు ప్రాంతాలను బట్టి అందులోని రకరకాల జాతుల, కులాల, ఉపకులాలను బట్టి మారుతూ ఉంటాయి. ఒకే దేవుడికి శాఖాహారము, మాంసాహారము విడివిడిగా కలిసి నైవేద్యాలు సమర్పించబడతాయి. ఆచార వ్యవహారాలను నిర్బంధంగా అమలు జరిపించడం అసాధ్యం. పూర్తి క్రూరమైన మత రాజకీయాల్లో ప్రజల వ్యక్తిగత ఆచార వ్యవహారాలపై కూడా నిర్బంధాలు ఉంటాయి. అంటే ఏ దేవుడిని పూజించాలి, ఏ ఆచార సంప్రదాయాలు పాటించాలో పాలకులు శాసిస్తారు. అలాగే మత పెద్దలు కూడా పరిపాలన ఎలా ఉండాలో? ప్రజలను ఏ విధంగా నియంత్రించాలో? పాలకులకు నిర్దేశిస్తారు. యూరప్‌లో క్రైస్తవ మిషనరీలు పాలకులను ఆ విధంగా శాసించాయి. కనుకనే అలాంటి పాలనలన్నీ కూలిపోయాయని చరిత్ర చెప్పిన సత్యం. సోషలిజం అంటే? సంక్షేమ రాజ్యమని అర్థం. భారత రాజ్యాంగం ఆర్టికల్ 39 నుండి 51 వరకు సంక్షేమ రాజ్యంపై ఆదేశిక సూత్రాల ద్వారా స్పష్టంగా పేర్కొన్నది. ఆర్టికల్ 41 మరింత స్పష్టంగా ప్రజల సంక్షేమంపై ప్రభుత్వానికి ఉండాల్సిన బాధ్యత లేమిటో విశద పరిచింది. రాజ్యమంటే కుటుంబ యజమాని. కుటుంబ యజమాని ఎలాగైతే ఆహారం, ఆరోగ్యం, చదువు, ఉపాధి, వృద్ధాప్య భాధ్యతపై దృష్టిపెట్టి సహకరించి భవిష్యత్తుకు బాట చూపిస్తాడో రాజ్యం కూడా తన ప్రజలకు అదేవిధమైన సహకారాన్ని అందించాలని ప్రమాణం చేసిన క్రమమే సామ్యవాదం. ఈ పదం రాజ్యాంగంలో ఉంది గనుక ఉచిత పథకాల ద్వారా ప్రజలకు దోచిపెడుతున్నారు అనే దుర్భావనలో కొందరు న్నారు. సంక్షేమ రాజ్యమంటే ఉచిత పథకాల ద్వారా చేయి విదల్చడం కాదు. ప్రజల నుండి వివిధ రూపాల్లో వచ్చిన పన్నుల ద్వారా కావాల్సిన మౌలిక వసతులు, కర్మాగారాలు, రవాణా సౌకర్యాలు, భారీ ప్రాజెక్టులు నిర్మించడంతో పాటు రోజువారి గడవటానికి కూడా కావాల్సిన ఏర్పాట్లు చేయడం. 1970వ దశకంలోనే మతప్రాతిపదిక రాజకీయాలకు కుంపటి అంటుకుంది. జవహర్‌లాల్ నెహ్రూ వ్యవహరించిన తటస్థ (న్యూట్రల్) పద్ధతికి ఇందిరాగాంధీ ప్రభుత్వం తిలోదకాలు ఇచ్చిందన్న వాదనకు ప్రతిపక్ష పదును పెట్టింది. మరోవైపు కుల అంతరాలతో అంటరానితనం సమసిపోలేదని నాటి ప్రభుత్వం గమనించింది. కులమత అంతరాలు అధికారిక కార్యక్రమాల్లో ఉండరాదని ఇందిరాగాంధీ భావించారు. దేశ పరిపాలనలో వ్యక్తిగత సాంప్రదాయ ఆచార వ్యవహారాలకు తావుండకూడదని సెక్యులర్ అనే పదాన్ని రాజ్యాంగ పీఠికలో పొందుపరిచారు. ఇప్పుడు సెక్యులరిజం అనే పదాన్ని తీసేస్తే దేశం ఒక మత రాజ్యంగా అవతరిస్తుంది. మత రాజ్యంగా అవతరించిన తర్వాత ఏ కార్యక్రమాలు, ఎలాంటి పూజలు, పునస్కారాలు చేయాలో గద్దెనెక్కిన వారే నిర్ణయిస్తారు. అంటే పార్లమెంట్ ప్రారంభోత్సవానికి సెంగోల్ పట్టుకుని ఒకరెళితే మరొక జాతికి సంబంధించిన వ్యక్తి ప్రధాని అయినప్పుడు జంతుబలి లేదా మరే ఇతర పద్ధతిలోనో ప్రారంభోత్సవం చేస్తారు. ఈ వ్యవహారాలను గమనించి మఠాధిపతులు, పీఠాధిపతులు దేవస్థానాల బోర్డులు, కులసంఘాలు, మత సమూహాలు తమలో తాము విభేదించి తీవ్ర ప్రతిపాదనలు ముందుకు తీసుకురావడానికి అవకాశం లభిస్తుంది. సెక్యులరిజం వ్యక్తిగత ఆచారాలకు నిర్బంధాన్ని విధించకుండా అధికారిక ప్రయాణాల్లో పాటించాల్సిన నిష్పక్షపాత పద్ధతులను సూచించే దిక్సూచి లాంటిది. ఇటీవల చూస్తే ఉరుము ఉరిమి మంగళం మీద పడ్డట్టు యాభై ఏండ్ల కింద భారతదేశంలో విధించిన అత్యవసర పరిస్థితిపై చర్చ జరుపుతూ భారత రాజ్యాంగ పీఠికలో సోషలిస్టు, సెక్యులర్ అనే పదాలపై విరుచుకు పడుతున్నారు.సామ్యవాదం, సెక్యులరిజం అనే పదాలు హిందూ మతానికి వ్యతిరేకమైనవిగా చిత్రీకరిస్తున్నారు. అంబేద్కర్ పొందుపర్చిన రాజ్యాంగ పీఠిక కావాలా? ఇందిరా గాంధీ మార్చి రాసిన రాజ్యాంగ పీఠిక కావాలా? అంటూ అర్నాబ్ గోస్వామిలాంటి వాళ్లు విషయాన్నీ విడమర్చకుండానే విద్వేషాన్ని విరజిమ్ముతున్నారు. ద్వేష పార్టీల సోషల్ మీడియా సైనికులు తమ వాట్సాప్ వాహనాలపై దీన్ని ఊరేగిస్తున్నారు. ఇది చాలా నష్టదాయకమైన పోకడ.ఆ నాటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీ విధించిన ఎమర్జెన్సీ కాలంలో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా భారత రాజ్యాంగం పీఠికలో సెక్యులర్, సోషలిస్ట్ అనే పదాలను జోడించించారు.అయితే ఇదేదో ప్రజలమీద ప్రేమతో కాదు. అనాటి రాజకీయ ఆర్థిక పరిస్థితుల వల్ల అలా జోడించాల్సి వచ్చింది. 1970వ దశకం ప్రారంభం నుండి ఆర్థిక సంక్షోభం మొదలైంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి అప్పటికి 25 ఏండ్లు గడిచిపోయినా ప్రజల ఆర్థిక స్థితుల్లో మార్పులు లేకపోగా స్వాతంత్ర్య ఫలాలను భూస్వాములతో కలిసి పెట్టుబడిదారులు మాత్రమే ఆరగించడం పెరిగిపోయింది. నిరుద్యోగం విపరీతమైంది. గ్రామాల్లో దేశ్‌ముఖ్‌ల వంటి పెత్తందారీ వ్యవస్థ తగ్గిపోయినప్పటికీ దొరల పాలనలో అసమానతల పర్వం తారాస్థాయికి చేరింది. ఆ సందర్భంలో 'గరీబీ హఠావో' అనే నినాదాన్ని కూడా ఇందిరాగాంధీ తీసుకున్నారు. అయితే ఈ పరిస్థితులను అప్పటి ప్రతిపక్ష రాజకీయ సమూహాలు సరిగ్గా ఎత్తి చూపటం ప్రారంభించాయి. అభ్యుదయ రీతిలో దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన అంశాన్ని అప్పటి తరానికి గుర్తుండటం వల్ల, ప్రధానిని వ్యతిరేకించడానికి కోర్టులు కూడా వెనుకాడలేదు. ఈ నేపథ్యంలో ఇందిరాగాంధీ ఎన్నికను సవాలు చేయడం, అలహాబాద్ హైకోర్టు తీర్పునివ్వడం వీటి పర్యవసానాలుగా ఇందిరాగాంధీ భావించారు. అందుకే తమ ప్రభుత్వం "ప్రజా సంక్షేమాన్ని వీడింది" అనే దుష్ప్రచారం జరుగుతోందని, తమది సంక్షేమ ప్రభుత్వమని సరాసరి రాజ్యాంగ పీఠికలో సామ్యవాదం అని పదాన్ని జోడించి రుజువు చేసుకున్నారు. అయితే ఈ సామ్యవాదం అనే పదాన్ని చేర్చిన తర్వాతనే, 1976లో "సమాన పనికి సమాన వేతనం" అనే చట్టం చేయబడింది. ఎమర్జెన్సీ విధింపు కూడా రాజ్యాంగంలోని 352 అధికరణం ద్వారా సాధ్యపడిందని మరిచిపోరాదు. ఆనాటి రాజ్యాంగాన్ని చీకటి అధ్యాయంగా ప్రస్తావించేవారు మరోవిషయాన్ని మర్చిపోతున్నారు. 75 ఏండ్ల స్వతంత్ర భారతావనిలో అనేక కొత్త రాష్ట్రాలు సృష్టించబడ్డాయి. కానీ మొదటిసారి రాష్ట్ర హోదా కలిగిన జమ్మూ కాశ్మీరును కేంద్రపాలిత ప్రాంతానికి కుదించడం కూడా ఎమర్జెన్సీకి తక్కువేమీ కాదు. ఆంండ్ల తర్వాత కూడా రాష్ట్ర హోదాను కల్పించకుండా ఎన్నికైన ప్రభుత్వానికి నామమాత్రపు అధికారు లతో కేంద్ర ప్రభుత్వమే అధికారాన్ని శాసిస్తూ, అక్కడి ప్రజలకు తీరని అన్యాయం చెయ్యట్లేదని చెప్పలేం. ఆర్టికల్ 370 రద్దు చేయడానికి జమ్మూకాశ్మీర్‌కు రాష్ట్ర హోదాను తీసివేయడానికి సంబంధమే లేదు. ఏదో విపత్తుకు భయపడి 2019లో కేంద్రం జమ్మూ కాశ్మీర్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చిందని, అలా మార్చడం దేశ చరిత్రలో ఓ చీకటి అధ్యాయమనేది కాదనలేము. ఏకపక్ష ధోరణితో ప్రతిపక్షానికి, ప్రభుత్వ పక్షానికి అవకాశం లేని పరిమిత స్వేచ్ఛపై పుల్వామా నుండి పహల్గామ్ వరకు తూటాలు కురుస్తూనే ఉన్నవి. అందుకే ప్రతిఅంశంపై ద్వేష భావనతో కాకుండా దీర్ఘాలోచనతో స్పందించడమే ఇప్పుడున్న పరిస్థితుల్లో సముచితం.

# మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి పై తెదేపా నాయకురాలు వైకుంఠం జ్యోతి పిర్యాదు



మన గళం,ఆలూరు : కొవ్వూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పై అనుచిత వాఖ్యలు చేసిన వైసీపీ మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డిపై టిడిపి నాయకురాలు వైకుంఠం జ్యోతి,శివ ప్రసాద్ లు ఆలూరు పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేశారు. ఒక మహిళా ఎమ్మెల్యే అని చూడకుండా ప్రశాంతి రెడ్డి పై అనుచిత వాఖ్యలు చేసిన వారిపై కేసు నమోదు చేసి, జైలుకు పంపాలని ఆలూరు సీఐ రవి శంకర్ రెడ్డికి వారు పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపా నాయకులు రాష్ట్రంలో మహిళలపై ఇష్టానుసారం అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నావైకాపా అధినేత జగన్ చూస్తూ కూర్చోవడం బాధాకరమన్నారు. రాష్ట్రంలో గత ఎన్నికల్లో వైసిపికి 11 సీట్లు మాత్రమే వచ్చినా సిగ్గులేకుండా మహిళలను టార్గెట్ చేస్తూ అసభ్యంగా మాట్లాడుతున్నారని జగన్ సొంత చెల్లిని,తల్లిని కూడా తమ పార్టీ వారిచే తిట్టించారని వారు విమర్శించారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పై మాజీ ఎమ్మెల్యే నల్లపు రెడ్డి చేసిన ఆరోపణలు వెనక్కి తీసుకోవాలని, లేని పక్షంలో మహిళ లతో భారీ ఎత్తున నిరసన ప్రదర్శనలు తెలుపుతామని వారు హెచ్చరించారు.

# కోడుమూరు టిడిపి మండల కన్వీనర్ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం



మన గళం కోడుమూరు : కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గంలో సుపరిపాలన తొలి అడుగు డోర్ టు డోర్ కోడుమూరు మండలంలో గౌరవనీయులు శ్రీ కేడీసీసీ చైర్మన్ డి. విష్ణువర్ధన్ రెడ్డి ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ఆదేశాల మేరకు కోడుమూరు టిడిపి మండల కన్వీనర్ రామకృష్ణారెడ్డి మరియు కోడుమూరు పట్టణ టిడిపి అధ్యక్షులు గంగాధర్ నాయుడు ఆధ్వర్యంలో సుపరిపాలన తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమం కోడుమూరు మండలం ప్యాలకుర్తి గ్రామంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో శ్రీ నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సుపరిపాలన సంవత్సరకాలంలో తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించడంతో మండల గ్రామస్థాయి నాయకులు బూత్ ఇన్చార్జులు పోటీతత్వంతో తీసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారన్నారు అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి ఎంత మేరకు వెళ్లాయని ప్రభుత్వం సంవత్సరకాల ప్రభుత్వం పాలన ఎలా ఉందని డోర్ టు డోర్ కార్యక్రమంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను అడగాలని వారి వాంగ్మూలం ప్రకారమే మై టిడిపి యాప్ లో వారు చెప్పిన మేరకే వారి సమస్యలను నమోదు చేయాలని కోడుమూరు మండలంలో ఇప్పటికే చురుకుగా డు టు డోర్ వెళ్లి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ప్రజల సమస్యలను తెలుసుకుంటున్నారని వారికి అన్ని విధాల సహకరిస్తామని వారి సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ స్థానిక నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# సుపరిపాలనకు తొలి అడుగు.. ఇంటింటికి మంచి ప్రభుత్వం... డీసీఎంఎస్ చైర్మన్ వై.నాగేశ్వరరావు యాదవ్



మన గళంప్యాపిలి నియోజకవర్గం కొమ్మమర్రి, గుట్టలపల్లి, కౌలుపల్లి, బూరుగల, సీతమ్మతండా గ్రామాల నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం లో భాగంగా డోన్ నియోజకవర్గం %మీూా% జయ సూర్య ప్రకాష్ రెడ్డి, కోట్ల సుజాతమ్మ, వై. నాగేశ్వరరావు యాదవ్, గ్రామ నాయకులు మండల స్థాయి నాయకులు, క్లస్టర్ ఇంచార్జులు, బూత్ ఇంచార్జులు, యూనిట్ ఇంచార్జులు, ఇతర టీడీపీ ముఖ్య నాయకులు ఇంటింటికి వెళ్లి మీకు ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయ అని తెలుసుకున్నారు . ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాల ద్వారా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో రాష్ట్రానికి ఏం చేశారు అనే విషయాలను, భవిష్యత్తులో ఏమేమి చేస్తారో కూడా వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కూడా ప్రజలకు వివరించారు సిఎం నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వం లో సంక్షేమంలో దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వని విధంగా 64 లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నామని, ఇందుకు ఏడాదికి 34వేల కోట్లు అవుతుందన్నారు. సూపర్ 6 హామీలలో భాగంగా

1) తల్లికి వందనం కింద 67.27 లక్షల మంది విద్యార్థులకు ఇప్పటికే నగదు జమ చేశామన్నారు.

2) దీపం-2 పథకం కింద ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాము.

3) 16,347 ఉపాధ్యాయ పోస్టులను డీఎస్సీ ద్వారా భర్తీ ప్రక్రియ తుది అంకానికి చేరింది

4)ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తామని

5)ఈ నెలలో అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు నగదు వేస్తామన్నారు.

6)రాష్ట్రవ్యాప్తంగా 204 అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేసి, రూ.5లకే పేదవాడి ఆకలి తీరుస్తున్నామని తెలిపారు. ప్రజా సమస్యలపై గతంలో వైసీపీ ఎమ్మెల్యేలు ప్రజల్లోకి వెళ్లిన పాపాన పోలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సీఎంతో , ఉప ముఖ్యమంత్రి మంత్రులు, ఎమ్మెల్యేలు ఇల్లు ఇల్లు తిరుగుతున్నారు. ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటి నెరవేరుస్తున్నామన్నారు.

# కోడుమూరు మండలంలోని యూరియాకి ఎటువంటి ఇబ్బంది లేదు ఏఓ రవి ప్రకాష్



మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు మండలం నందు డీసీఎంఎస్ కు 40 టన్నుల యూరియా రావడం జరిగినది మరియు ఆర్ఎస్కే కి 13 టన్నుల యూరియా ఈరోజు రావడం జరిగింది కావున మండలంలోని రైతులందరూ యూరియాకి ఎటువంటి ఇబ్బంది ఉండదని మండల వ్యవసాయ అధికారి రవి ప్రకాష్ తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీసీఎంఎస్ లో కానీ లేదా మీ గ్రామాల్లో ఉన్నటువంటి ఆర్ఎస్ కేల్లలో యూరియా కావాల్సిన దానికన్నా ఎక్కువ ఉంది ఈ అవకాశాన్ని రైతులందరూ ఉపయోగించుకోవాల్సిందిగా తెలియజేశారు ప్రతి ఆర్ ఎస్ కె కి 13 టన్నుల యూరియా వస్తూ మండల కేంద్రమైన డిసిఎంఎస్ కు 40 టన్నుల యూరియా డీలర్ల పరిధిలో కాకుండా ప్రభుత్వ పరిధిలో ఉంది ఈ విషయాన్ని రైతులందరూ గమనించగలరని ఈ సందర్భంగా వారు తెలియజేశారు ఎక్కడ కూడా యూరియాకి కొరత లేదని ఎక్కడైనా యూరియా కొరత ఏర్పడితే తమ దృష్టికి తీసుకురావాలని మండలంలోని గ్రామ రైతులకు మండల వ్యవసాయ అధికారి రవి ప్రకాష్ తెలియజేశారు

# శ్రీశైలం డ్యాం రెండు గేట్లు మూసివేత



మనగళం శ్రీశైలం : శ్రీశైలం జలాశయానికి వరద తగ్గడంతో మూడు గేట్లలో రెండు గేట్లను శనివారం మూసివేశారు. ఉదయం 6 గంటల సమయంలో ఒక గేటు.. ఉ.10 గంటల సమయంలో మరో గేటును క్లోజ్ చేశారు. ఒక్క గేటు నుంచి నాగార్జునసాగర్కు నీటి విడుదలను కొనసాగిస్తున్నారు. జూరాల, తుంగభద్ర ప్రాజెక్టుల ద్వారా 1,37,635 క్యూసెక్కుల వరద నీరు శ్రీశైలానికి చేరుతోంది. డ్యామ్ నీటిమట్టం 882.70 అడుగులు, నీటి నిల్వ సామర్థ్యం 202.9673 టీఎంసీలుగా నమోదైంది.

# రైతులందరికీ సాగునీరు అందిస్తాం




- సీజనల్ పంటలపై రైతులకు అవగాహన కల్పించాలి
- రైతులు నీటిని వృధా చేయరాదు
- మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, ఎన్ ఎం డి ఫరూక్

మనగళం, నంద్యాల : నంద్యాల జిల్లాలో పంటలు సాగు చేసే ప్రతి రైతుకు సాగునూరు అందించి రైతుల సంక్షేమానికి కృషి చేయడం జరుగుతుందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, రాష్ట్ర న్యాయ, మైనార్టీ, సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్ నందు జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆధ్వర్యంలో(ఖరీఫ్: 2025-26), జిల్లా నీటిపారుదల సలహా మండలి సమావేశం నిర్వహించారు. సమావేశానికి మంత్రులతోపాటు జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి, ఎమ్మెల్యేలు గౌరు చరితారెడ్డి, బుడ్డా రాజశేఖర్ రెడ్డి, భూమా అఖిలప్రియ, గిత్త జయసూర్య హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు రైతులు సూచనల మేరకు ఈరోజు అర్ధరాత్రి నుంచి ఎస్ఆర్బిసి, కెసి కెనాల్, తెలుగు గంగా తదితర ప్రాజెక్టులన్నింటికీ నీటిని విడుదల చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఉన్న రైతులందరూ ఉన్న నీటిని వృథా చేయకుండా ప్రస్తుత ఖరీఫ్ సీజన్ నుంచి వచ్చే రబి సీజన్ వరకు నీరు ఉండే విధంగా పంటలను సాగు చేయాలన్నారు. ప్రతి ఒక్కరు వరి సాగు చేయడం వల్ల భవిష్యత్తులో సమస్యలు వస్తున్నాయని, వీటిని దృష్టిలో ఉంచుకొని రైతులు సీజనల్ పంటలపై దృష్టి పెట్టాలన్నారు. నేడు ఐఎ బి సమావేశంలో ముఖ్యంగా వాటర్ యూజర్ అసోసియేషన్ సభ్యులు కొత్తగా వచ్చిన తర్వాత వారి పర్యవేక్షణలోనే నీటికి సంబంధించిన పనులన్నీ చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఉండే రైతులు ఎవరు ఇబ్బందులు పడకుండా ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చివరి ఆయకట్టు వరకు నీరు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ నీటిపారుదలశాఖ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి రైతులకు సంబంధించిన నీటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. సమావేశంలో ప్రజా ప్రతినిధులు, రైతులు తెలియజేసిన సమస్యలన్నీ త్వరితగతిన పరిష్కరించి రైతులకు న్యాయం చేయడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, ఇతర ఎమ్మెల్యేలు మాట్లాడుతూ ఆళ్లగడ్డ కేసీ కెనాల్ కాలువ మీద శిల్ప వెంచర్ వేసి ఇరిగేషన్ ల్యాండ్ ను దుర్వినియోగం చేయడం జరిగిందని, వెంచర్ వేసిన వారిపై ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో లస్కర్ల సిబ్బంది కొరత వల్ల రైతులకు సక్రమంగా నీరు అందించలేకపోతున్నామని లస్కర్ల పోస్టులను భర్తీ చేసి సమస్యను పరిష్కరించాలన్నారు.

# శ్రీశైలం పోలీస్ స్టేషన్కు రెండు బైకులు



మనగళం శ్రీశైలం : ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు, క్షేత్ర పరిధిలో పోలీస్ సిబ్బంది రాత్రి, పగలు గస్తీ తిరిగేందుకు నంద్యాల ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా రెండు కొత్త బైకులను శ్రీశైలం వన్ టౌన్ పోలీస్ స్టేషన్కు కేటాయించారు. జిల్లా వ్యాప్తంగా 16 బైకులు కేటాయించగా, అందులో శ్రీశైలానికి ప్రాధాన్యత ఇస్తూ రెండు బైకులు పంపించారు. ఈ మేరకు సీఐ జి.ప్రసాదరావు బైకులను పరిశీలించి, సిబ్బందికి కేటాయించారు.

# సాంస్కృతిక కార్యక్రమాలు




మనగళం శ్రీశైలం : దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్య కళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈరోజు (12.07.2025) శ్రీమతి సంధ్యాత్రివేణి మరియు వారి బృందం, ఎన్.టి.ఆర్. జిల్లా వారిచే గాత్రకచేరి కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ గాత్రకచేరి కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో శక్తి సహిత గణపతి, ముదాకరాత్త మోదకం, కైలాసగిరిలోన, శంకరం శివశంకరం, నమ:శివాయా నటేశ్వరాయ, శంభో... శివశంభో, పాహి పాహి గజననా తదితర గీతాలను రేణుశ్రీ, జ్ఞాన, లాస్యప్రియ, నందిని, గోపి, సంధ్యాత్రివేణి తదితరులు ఆలాపించనున్నారు. ఈ కార్యక్రమానికి మృదంగ సహకారాన్ని జగన్మోహిని అందించనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతి రోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ ధర్మపథం కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

# భక్తులతో కిటకిటలాడుతున్న శ్రీశైలం





మనగళం శ్రీశైలం : శ్రీశైలంటెంపుల్: శ్రీశైల మహాక్షేత్రంలో వెలసిన శ్రీభ్రమరాంబా మల్లికార్జున స్వామిఅమ్మవార్ల దర్శనానికి భక్తులు పోటెత్తారు. ఆదివారం తొలిఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామిఅమ్మవార్లను దర్శించుకునేందుకు భక్తు లు అధికసంఖ్యలో తరలివచ్చారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు మల్లన్న దర్శనానికి భారీగా తరలివచ్చారు. వేకువజాము నుంచి పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు మల్లికార్జునస్వామివారి దర్శనానికి క్యూలైన్ వద్దకు చేరుకున్నారు. ఉచిత, శీఘ్ర, అతిశీఘ్ర దర్శన క్యూలైన్ల ద్వారా భక్తులు స్వామిఅమ్మవార్లను దర్శించుకున్నారు. మూడు విడతలుగా పలువురు భక్తులు టికెట్లు పొంది స్వామివారి స్పర్శదర్శనం నిర్వహించు కున్నారు. భక్తుల శివనామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. భక్తుల రద్దీతో క్షేత్ర పురవీధులన్ని కిటకిటలాడాయి.

# శ్రీ శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి అన్నప్రసాదానికి భారీ విరాళం



మనగళం శ్రీశైలం : ఈ రోజు (11.07.2025) దేవస్థానం నిర్వహిస్తున్న శాశ్వత అన్నప్రసాద వితరణ విరాళం రూ. 1,00,116/-లను శ్రీ ఆర్. రవికుమార్, హైదరాబాద్ వారు విరాళాన్ని అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు కె. అయ్యన్నకు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.

# యదేచ్ఛగా అక్రమ ఇసుక తవ్వకాలు



మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు మండలం గోరంట్ల గ్రామంలో హంద్రీ నదిలో ఇసుక అక్రమ తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. ఉచిత ఇసుక పేరుతో నిబంధనలకు విరుద్ధంగా ఎక్కడపడితే అక్కడ తవ్వకాలు సాగిస్తూ ఉచిత ఇసుక మాటున హంద్రీ నదిలో ట్రాక్టర్లతో పెద్ద ఎత్తున ఇసుక అక్రమ రవాణా కొనసాగుతోంది. ఇక్కడ అక్రమ ఇసుక రవాణా సాగిపోతున్న పట్టించుకునే పరిస్థితి కనిపించడం లేదు. గోరంట్ల గ్రామానికి తాగునీటిని సరఫరా చేసే పైపులైన్ల దగ్గర ఇసుక తవ్వడం వలన పైపులైన్ విరిగిపోయి గ్రామానికి మంచినీటి సరఫరా రెండు రోజులపాటు అంతరాయం కలిగింది. పైపులైన్ తిరిగి రిపేరు చేయడానికి చేయడానికి వయ్యప్రయాసలు పడవలసి వస్తోంది. అక్రమ తవ్వకాల వలన పైపులైన్ పూర్తిగా దెబ్బ తినే ప్రమాదం ఉంది తద్వారా తాగునీటి సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడే అవకాశం ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక అక్రమత అవకాలకు అడ్డుకట్ట వేయాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

# దేశీయంగా రేర్ ఎర్త్ మాగ్నెట్ల తయారీకి రూ.1,345 కోట్లతో ప్రత్యేక నిది

మన గళం : దేశీయంగా రేర్ ఎర్త్ మాగ్నెట్ల ఉత్పత్తికి ప్రభుత్వం సిద్ధమైంది. ఇందుకోసం ముందుకు వచ్చే కంపెనీలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించేందుకు రూ.1,345 కోట్లతో ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయనుంది. కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్డీ కుమార స్వామి ఈ విషయం ప్రకటించారు. రాష్ట్రాలతో చర్చించిన తర్వాత ఈ ప్రతిపాదనను కేంద్ర క్యాబినెట్ ఆమోదానికి పెడతామని ఆయన చెప్పారు. అయితే రేర్ ఎర్త్ మాగ్నెట్ల తయారీకి రెండు కంపెనీలను మాత్రమే ఎంపిక చేయనున్నట్టు కుమార స్వామి తెలిపారు. రేర్ ఎర్త్ ఖనిజాల ఉత్పత్తి, వాటిని శుద్ధి చేయడం, శుద్ధి చేసిన ఖనిజాల నుంచి తుది ఉత్పత్తులైన రేర్ ఎర్త్ మాగ్నెట్ల తయారీ వరకు అన్ని దశల్లోనూ కంపెనీలకు ప్రభుత్వం అండగా ఉంటుందని కేంద్ర మంత్రి చెప్పారు. ఇప్పటికే వినియోగించి పారేసిన రేర్ ఎర్త్ మాగ్నెట్లను కరిగించి ఆ భస్మంతో మాగ్నెట్లను తయారు చేసేలా కంపెనీలను ప్రోత్సహించడం తమ లక్ష్యమని ప్రభుత్వం ప్రకటించింది. ఆటోమొబైల్, కంప్యూటర్ చిప్స్, విండ్ టర్బైన్స్లో రేర్ ఎర్త్ మాగ్నెట్లు కీలకం. ప్రస్తుతం ఈ మాగ్నెట్ల ఉత్పత్తిలో చైనాదే హవా. ప్రపంచ ఉత్పత్తిలో 90 శాతం చైనాలోనే కేంద్రీకృతమైంది. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి చైనా మన దేశానికి వీటి ఎగుమతులను నిలిపివేసింది. దీంతో దేశీయ ఆటోమొబైల్ కంపెనీలు ముఖ్యంగా విద్యుత్ వాహనాల కంపెనీలు వీటి సరఫరా కోసం అరిచి గగ్గోలు పెడుతున్నాయి. అయినా చైనా నుంచి ఉలుకూ పలుకు లేదు. ప్రత్యామ్నాయాలు చూద్దామన్నా పెద్దగా ఫలించడం లేదు.

# భారత్‌లో ఇటాలియన్ స్కూటర్లు.. ఫీచర్స్ మామూలుగా లేవుగా..



మన గళం ఈ స్కూటర్ రెండు రంగులలో వస్తుంది. వీటిలో ఎరుపు, బూడిద రంగు ఎంపికలు ఉంటాయి. ఈ స్కూటర్ హై టెన్సైల్ స్టీల్ ఫ్రేమ్‌పై నిర్మించింది కంపెనీ. హైడ్రాలిక్ సస్పెన్షన్‌ను కలిగి ఉంటుంది. ఇటాలియన్ ద్విచక్ర వాహన సంస్థ వివిఎస్ఎఫ్ (వెలోసిఫెరో) ఈ సంవత్సరం పండుగ సీజన్‌లో భారతదేశంలో తన కొత్త మాబ్‌స్టర్ స్కూటర్‌ను విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. వివిఎఫ్ మాబ్‌స్టర్ భారతదేశంలో కంపెనీ రెండవ మోడల్ అవుతుంది. కంపెనీ గతంలో వివిఎఫ్ టెన్నిస్ ఎలక్ట్రిక్ స్కూటర్‌ను విడుదల చేసింది. ఇది స్పోర్టీ స్కూటర్ అవుతుంది. ఇందులో ఇన్-బిల్ట్ డాష్‌క్యామ్ వంటి అనేక అధునాతన లక్షణాలు ఉంటాయి. భారతదేశంలో బ్రిక్స్టన్ మోటార్ సైకిళ్లను కూడా విక్రయించే మోటోహాస్ ద్వారా వివిఎఫ్ భారతదేశానికి తీసుకువస్తోంది. వివిఎఫ్ మోబ్‌స్టర్ పెట్రోల్‌తో నడిచే స్కూటర్, ప్రత్యేకంగా యువ కస్టమర్ల కోసం రూపొందించారు. దీనిని ప్రముఖ ఇటాలియన్ డిజైనర్ అలెశాండ్రో టార్టారిని రూపొందించారు. దీని లుక్ హై-పెర్ఫార్మెన్స్ స్ట్రీట్‌ఫైటర్ మోటార్‌సైకిళ్ల నుండి ప్రేరణ పొందింది. దీని డిజైన్ చాలా పదునైనది, ఆకర్షణీయమైనదిగా ఉండనుంది. దీని బాడీపై చాలా కట్‌లు, మడతలు ఉన్నాయి. ఈ స్కూటర్ రెండు రంగులలో వస్తుంది. వీటిలో ఎరుపు, బూడిద రంగు ఎంపికలు ఉంటాయి. ఈ స్కూటర్ హై టెన్సైల్ స్టీల్ ఫ్రేమ్‌పై నిర్మించింది కంపెనీ. హైడ్రాలిక్ సస్పెన్షన్‌ను కలిగి ఉంటుంది. రెండు చక్రాలలో బ్రేకింగ్ కోసం డిస్క్ బ్రేక్‌లు ఉంటాయి. ఇందులో అల్లాయ్ వీల్స్ ఉంటాయి. వీటిపై ప్రీమియం టైర్లు ఉంటాయి. అయితే కంపెనీ పెద్దగా సమాచారాన్ని పంచుకోలేదు. ఇందులో ఫ్రంట్ డాష్‌క్యామ్, లిక్విడ్ కూలింగ్, స్విచ్చుబుల్ ఎబిఎస్ వంటి ఫీచర్లు ఉంటాయి. దీనితో, 5-అంగుళాల వివిఎఫ్ డిస్‌ప్లే అందుబాటులో ఉంటుంది. ఇది లిక్విడ్-కూల్డ్‌గా ఉంటుందని, అంతర్జాతీయంగా ఈ స్కూటర్ 125 సిసి, 180 సిసి ఇంజిన్ ఎంపికలలో లభిస్తుంది. 125 సిసి ఇంజిన్ 11.8 బిహెచ్‌పి, 11.7 ఎన్ఎమ్ టార్క్‌ను ఇస్తుంది. అయితే 180 సిసి ఇంజిన్ 17.7 బిహెచ్‌పి, 15.7 ఎన్ఎమ్ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. 180 సిసి వెర్షన్ భారతదేశంలో లాంచ్ అవుతుందని నమ్ముతారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# డీమార్ట్‌లో తెగ షాపింగ్ చేస్తున్నారా?




మన గళం : డీ మార్ట్‌లో డిస్కౌంట్లు ఎక్కువగా ఉన్నాయని తెగ షాపింగ్ చేస్తున్నారా.? అయితే కొంచెం ఆగండి. ఈ వార్త చదివేయండి. ఈ ఒక్క పని చేస్తే.. డిస్కౌంట్లు కంటే ఎక్కువగా డబ్బు ఆదా చేయవచ్చు. డీమార్ట్.. బట్టలు, పండ్లు, నిత్యావసర వస్తువులు.. ఇలా దొరకని వస్తువు అంటూ ఏది ఉండదు. డిస్కౌంట్లు, 1o1 ఆఫర్లు లాంటివి పెట్టి కస్టమర్లను ఆకర్షిస్తుంది. ప్రతీ వారం నార్మల్‌గా ఇంటి షాపింగ్ చేయడం వరకు ఓకే.. ఆఫర్లు పెట్టారు కదా అని తెగ షాపింగ్ చేస్తుంటే.. ఓసారి ఇది చూడండి. డీమార్ట్‌లో ఆఫర్లు ఉన్నాయ్ కదా అని.. ఎగబడి కొనే బదులు.. డీమార్ట్ షేర్స్‌ను మీరు కొంటే.. డబ్బులు డబుల్ అవ్వడం ఖాయం. అదెలా అని అనుకుంటున్నారా.. ప్రస్తుతం డీమార్ట్(అవెన్యూ సూపర్‌మార్ట్స్ లిమిటెడ్) షేర్ రూ. 4070.20గా ఉంది. గత వారం రోజుల్లో అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చితలు కారణంగా ఈ షేర్ ధర డ్రాప్ అవుతోంది. సుమారు రూ. 213.90 మేరకు తగ్గింది. మీరు ఈ షేర్‌లో ఇన్వెస్ట్ చేస్తే.. కేవలం ఆరు నెలలలోనే డబ్బులు డబుల్ అవ్వడం ఖాయం. ప్రస్తుతం షేర్ వాల్యూ డౌన్‌సైడ్ ఉన్నప్పటికీ.. కచ్చితంగా వచ్చే ఆరు నెలలలో ఇది మళ్లీ పెద్ద బుల్ రన్ ఇవ్వడం ఖాయం. అలాగే క్యూ2న ఫలితాలు వచ్చాక.. షేర్ కచ్చితంగా దూసుకుపోతుందని అనలిస్టులు అభిప్రాయపడుతున్నారు. ఈ షేర్ 52 వీక్ హై నుంచి ప్రస్తుతం డౌన్ ట్రెండ్‌లో ట్రేడ్ అవుతోంది. కానీ మరో ఆరు నెలల్లోనే సరికొత్త 52 వీక్ హై టచ్ అవ్వడం ఖాయం అని చెబుతున్నారు. డీమార్ట్ గత 52 వీక్ హై 5484.85గా ఉంది.

# ఈ రైతులకు షాకివ్వనున్న కేంద్రం.. ఇక వీరికి పీఎం కిసాన్ స్కీమ్ రాదు

మన గళం : మీడియా నివేదికల ప్రకారం, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జూలై 20న బీహార్‌లోని మోతీహరిని సందర్శించవచ్చు. అదే రోజున ఆయన ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి 20వ విడతను విడుదల చేసే అవకాశం ఉంది.ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి ( పిఎం కిసాన్ సమ్మాన్ నిధి) లబ్ధిదారులు 20వ విడత కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇది అతి త్వరలో రైతుల ఖాతాలకు బదిలీ అవుతుంది. కానీ ఈ విడత డబ్బును పొందడానికి, రైతులు కొన్ని ముఖ్యమైన పనులను సకాలంలో పూర్తి చేయాల్సి ఉంటుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రధానమంత్రి కిసాన్ యోజన కింద, అర్హత కలిగిన రైతులకు ప్రతి సంవత్సరం రూ.6,000 సహాయం అందుతుంది. ఈ మొత్తాన్ని డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ ద్వారా మూడు సమాన వాయిదాలలో నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు చేరుతుంది. ప్రభుత్వం సోషల్ మీడియాలో 'రైతుల భవిష్యత్తు సురక్షితంగా ఉంది. భారతదేశ వ్యవసాయం సంపన్నంగా ఉంది. ప్రధానమంత్రి కిసాన్ 20వ విడతను పొందడానికి ఈరోజే కొన్ని ముఖ్యమైన పనులను పూర్తి చేయండి' అని పేర్కొంది. ఈ పథకం ప్రయోజనాలను పొందడానికి పిఎం కిసాన్ పోర్టల్ లేదా సమీపంలోని కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా ఎలక్ట్రానిక్ కెవైసి చేయించుకోవడం అవసరం. ఆధార్‌ను బ్యాంక్ ఖాతాకు లింక్ చేయండి: మీ ఆధార్ నంబర్‌ను మీ యాక్టివ్ బ్యాంక్ ఖాతాకు లింక్ చేయాలి. అది లింక్ చేయకపోతే, డబ్బు బదిలీ కాదు. బ్యాంక్ ఖాతా వివరాలను తనిఖీ చేయండి: బ్యాంక్ ఖాతా నంబర్, ఐఎఫ్ఎస్‌సి కోడ్ వంటి వివరాలను ఒకటికి రెండుసార్లు తనిఖీ చేయండి. తప్పుడు సమాచారం లావాదేవీ విఫలం కావడానికి కారణం కావచ్చు. భూమి రికార్డులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించండి: మీ భూమి రికార్డులలో




ఏదైనా లోపం ఉంటే లేదా పత్రాలు అసంపూర్ణంగా ఉంటే, వెంటనే స్థానిక అధికారులను సంప్రదించి సరిదిద్దుకోండి, లేకుంటే అర్హత రద్దు కావచ్చు. లబ్ధిదారుని స్థితిని తనిఖీ చేయండి: ఞఞఞ.జూఎఎఅయిఖఅ.స్త్రశీజ.ఱఅ ని సందర్శించడం ద్వారా మీరు మీ అర్హత స్థితి, మునుపటి వాయిదాల గురించి సమాచారం, దరఖాస్తు స్థితిని తనిఖీ చేయవచ్చు. మొబైల్ నంబర్‌ను అప్‌డేట్ చేయండి: మీ మొబైల్ నంబర్ పాతదైతే మీకు ఒపిటి, ఇతర హెచ్చరికలు రావు. అందుకే మీ మొబైల్ నంబర్‌ను అప్‌డేట్ చేయండి. మీడియా నివేదికల ప్రకారం, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జూలై 20న బీహార్‌లోని మోతీహరిని సందర్శించవచ్చు.

# 8 బీమా కంపెనీలకు ఐఆర్‌డీఏఐ ఝలక్

మన గళం : ఆరోగ్య బీమా పాలసీల సెటిల్‌మెంట్స్ లోపాలపై బీమా నియంత్రణ, అభివృద్ధి మండలి (ఐఆర్‌డీఏఐ) మరోసారి ఆందోళన వ్యక్తం చేసింది. ఈ విషయంలో ఎనిమిది బీమా కంపెనీలకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఈ కంపెనీలన్నీ క్లెయిమ్స్ సెటిల్‌మెంట్‌కు సంబంధించి గత ఏడాది మే నెలలో తాము జారీ చేసిన 'హెల్త్ ఇన్సూరెన్స్ మాస్టర్ సర్క్యులర్' నిబంధనలు తుంగలో తొక్కాయని పేర్కొంది. ప్రైవేట్ రంగంలోని నివా బూపా హెల్త్ ఇన్సూరెన్స్, స్టార్ హెల్త్ అండ్ అల్లైడ్ ఇన్సూరెన్స్, కేర్ హెల్త్ ఇన్సూరెన్స్, మణిపాల్‌సిగ్మా హెల్త్ ఇన్సూరెన్స్, టాటా ఏఐజీ జనరల్ ఇన్సూరెన్స్, ఐసీఐసీఐ లొంబార్డ్ జనరల్ ఇన్సూరెన్స్, హెచ్‌డీఎఫసీ ఎర్గో జనరల్ ఇన్సూరెన్స్‌తో పాటు ప్రభుత్వ రంగంలోని న్యూ ఇండియా అష్యూరెన్స్ కంపెనీకి కూడా ఈ నోటీసులు అందాయి. వచ్చే వారం చర్చ: ఈ నోటీసులకు ఇప్పటి వరకు ఐసీఐసీఐ లొంబార్డ్, న్యూ ఇండియా అష్యూరెన్స్ మాత్రమే సమాధానం ఇచ్చాయి. మిగతా కంపెనీలు ఇంకా సమాధానం ఇవ్వాల్సి ఉంది. వచ్చే వారం జరిగే ఐఆర్‌డీఏఐ బోర్డు సమావేశంలో ఈ అంశం చర్చకు రానుంది. బీమా కంపెనీలు ఇచ్చిన సమాధానాలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటారు. జరిమానాలు లేదా పాలసీదారులకు వడ్డీతో సహా క్లెయిమ్స్ రిఫండ్ చేయమని ఆదేశించే అవకాశం ఉందని భావిస్తున్నారు

# ఆన్‌లైన్‌లో ఓటర్ ఐడీ కార్డును ఎలా డౌన్‌లోడ్ చేయాలి?

మన గళం : ఇప్పుడు ఎన్నికల సంఘం ప్రజలకు ఓటరు కార్డును డౌన్‌లోడ్ చేసుకునే సదుపాయాన్ని కల్పిస్తోంది. మీకు కావాలంటే మీరు ఓటరు కార్డు ఇ-ఇపిఐసి (డిజిటల్ కాపీ) డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఓటరు కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నా ఇంకా డౌన్‌లోడ్ చేసుకోలేదా? ఓటరు కార్డు కోసం దరఖాస్తు చేసుకోవడం, డౌన్‌లోడ్ చేసుకోవడం ఒకటే ప్రక్రియ. దీని కోసం మీరు సైబర్ కేఫ్‌కి, మీ సేవా, ఆన్‌లైన్ సెంటర్లకు వెళ్లాల్సిన అవసరం లేదు. ఓటరు కార్డు లేకపోవడంతో చాలాసార్లు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. మీకు ఓటర్ ఐడి లేకపోతే మీరు మీ ఓటు వేయలేరు. కానీ ఇప్పుడు మీరు చాలా సమస్యలను ఎదుర్కోవాల్సిన అవసరం లేదు. ఇప్పుడు ఎన్నికల సంఘం ప్రజలకు ఓటరు కార్డును డౌన్‌లోడ్ చేసుకునే సదుపాయాన్ని కల్పిస్తోంది. మీకు కావాలంటే మీరు ఓటరు కార్డు ఇ-ఇపిఐసి (డిజిటల్ కాపీ) డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. డిజిటల్ ఓటర్ కార్డును డౌన్‌లోడ్ చేసుకునే పూర్తి ప్రక్రియను తెలుసుకోండి. ఫోన్‌లో డౌన్‌లోడ్ చేయడమే కాకుండా, మీరు డిజిలాకర్‌లో మీ ఓటర్ ఐడిని కూడా అప్‌లోడ్ చేయవచ్చు. ఓటరు




కార్డును డౌన్‌లోడ్ చేసుకోవడానికి ముందుగా భారత ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్ కి వెళ్లండి . దీని కోసం ఖచ్చితంగా ఎన్‌విఎస్‌పి పోర్టల్‌లో ఖాతాను సృష్టించండి. ఇక్కడ అవసరమైన వివరాలను పూరించడం ద్వారా మీరు లాగిన్ చేయవచ్చు. ఇప్పుడు మీ ఎన్నికల ఫోటో గుర్తింపు కార్డ్ నంబర్‌ను నమోదు చేయండి. ఇది కాకుండా ఫారమ్ రిఫరెన్స్ నంబర్‌ను నమోదు చేసి, రాష్ట్రాన్ని ఎంచుకోండి.

# క్యాన్సర్ రిస్క్ తగ్గిస్తున్న బ్రోకలీ..

మన గళం : క్యాన్సర్ ఎందుకు వస్తుంది? దీనికి గల ప్రమాదకారకాలు ఏంటి? అనే విషయాలపై ఇంకా పరిశోధనలు కొనసాగుతున్నాయి. ధూమపానం, వాయు కాలుష్యం, ఆస్బెస్టాస్, ఆల్కహాల్ వినియోగం, అతినీలలోహిత వికిరణం, హెలికోబాక్టర్ పైలోరీ ఇన్‌ఫెక్షన్, జీవనశైలి, అధిక శరీర బరువు, సరైన ఆహారం తీసుకోకపోవడం కారణంగా ఉన్నాయని ఇప్పటి వరకు గుర్తించారు. కాగా ఈ అంశాలను దృష్టిలో ఉంచుకుని ప్రయోగాలు చేస్తున్న శాస్త్రవేత్తలు.. బ్రోకలీ వినియోగం క్యాన్సర్ సంభావ్యతను తగ్గిస్తుందని ఇప్పటికే గుర్తించారు. అయితే తాజా అధ్యయనం దీని వల్ల కలిగే సైడ్ ఎఫెక్ట్స్‌పై దృష్టిపెట్టింది. దాదాపు 73వేల మంది శాస్త్రవేత్తలు ఇంతకు ముందు చేసిన అధ్యయనాలను సమీక్షించిన స్టడీ.. బ్రోకలీ తక్కువగా తీసుకుంటే క్యాన్సర్ రిస్క్ అధికంగా ఉందని తేల్చింది. తరచుగా తీసుకోవడం అనేక క్యాన్సర్‌ల నుంచి రక్షణ ప్రభావాన్ని అందించగలదని సూచిస్తుంది.అధిక బ్రోకలీ తీసుకోవడం అంటే కనీసం వారానికి ఒకసారి, గరిష్టంగా రోజుకు ఒకసారి తీసుకున్నా ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేవని గుర్తించింది. తక్కువ బ్రోకలీ తీసుకోవడం అంటే నెలకు కనీసం మూడు సార్లు అయినా ఆహారంలో చేర్చుకోకపోతే క్యాన్సర్ రిస్క్ ఫేస్ చేసే చాన్స్ ఉంటుందని హెచ్చరించింది. మొత్తానికి బ్రోకలీ వినియోగం సంపూర్ణ ప్రయోజనాలు ఇంకా తెలియాల్సి ఉండగా..మరిన్ని పరిశోధనలు అవసరం.



# పుదీనా.. అనారోగ్య సమస్యలకు చెక్..

మన గళం : వేసవిలో చాలా ఇళ్లలో పుదీనా చట్నీని ఇష్టపడుతుంటారు. అనేక రకాల పానియాలకు తాజా రుచిని కలిగించేందుకు పుదీనాను ఉపయోగిస్తుంటారు. పుదీనా రుచి, వాసన అద్భుతమైనది మాత్రమే కాదు, ఇది ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను కూడా కలిగిస్తుంది. అయితే వేసవిలో, పుదీనా మిమ్మల్ని ఒకటి కాదు, రెండు కాదు అనేక సమస్యల నుండి కాపాడుతుంది. దీనితో పాటు వేసవిలో సంభవించే చర్మ సంబంధిత సమస్యల నుంచి కూడా ఉపశమనం కలిగిస్తుంది. పుదీనాలో శీతలీకరణ గుణాలు ఉండడమే కాకుండా ఇందులో మెగ్నీషియం, నియాసిన్, థయామిన్, ఐరన్, పొటాషియం, విటమిన్ ఎ, సి వంటి అనేక పోషకాలు కూడా ఉన్నాయి. కాబట్టి వేసవిలో పుదీనా మీకు ఏ ఆరోగ్య సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. జీర్ణక్రియ మెరుగు..వేసవిలో ప్రజలు చాలా జీర్ణ సమస్యలను ఎదుర్కొంటారు. పుదీనాతో అజీర్ణం, అసిడిటీ, గ్యాస్ పెయిన్, వికారం, వాంతులు వంటి సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు. జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం పొందడానికి, పుదీనా టీని తయారు చేసి త్రాగవచ్చు.శరీర ఉష్ణోగ్రత సమతుల్యంగా.. వేసవిలో, శరీర ఉష్ణోగ్రతను సమతుల్యం చేసే వాటిని తినడం మంచిది. ఎందుకంటే ఇది హీట్‌స్ట్రోక్‌ను నివారిస్తుంది. పుదీనా ఆకులు కడుపుని చల్లబరుస్తాయి. దీని కోసం పుదీనా సిరప్ తయారు చేసి త్రాగవచ్చు.తలనొప్పి నుంచి ఉపశమనం..వేసవిలో శరీరంలో వేడి పెరగడం వల్ల తరచూ తలనొప్పితో బాధపడుతుంటారు. దీనిని దూరం చేయడంలో పుదీనా కూడా ప్రభావవంతంగా



వంటి సమస్యలు ఎదురైతే పుదీనా సువాసన ఉపశమనం కలిగిస్తుంది. అంతే కాదు పుదీనా ఆకుల టీ ఉపశమనం కలిగిస్తుంది. చర్మ సమస్యలకు చెక్.. వేసవిలో చర్మం పై మొటిమల సమస్య పెరిగితే పుదీనా ఆకుల రసాన్ని అప్లై చేయవచ్చు. లేదా ఫేస్ ప్యాక్ లాగా చర్మ సంరక్షణలో ఉపయోగించవచ్చు. చర్మ సమస్యలను దూరం చేయడమే కాకుండా, చర్మానికి చల్లదనాన్ని అందిస్తుంది. అలాగే శరీరాన్ని, మనస్సును రిఫ్రెష్ చేస్తుంది.

# నీరు తగినంత తీసుకోకపోతే వచ్చే అనారోగ్య సమస్యలు..!

మన గళం : శరీరంలో నీటి శాతం తగ్గినప్పుడు రకరకాల సమస్యలు తలెత్తుతాయి. శరీరంలో నీరు తక్కువగా ఉండడంతో జాగ్రత్తలు తీసుకోకపోతే ఈ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.శరీరానికి తగినంత నీరు అందనప్పుడు శరీరంలో డీహైడ్రేషన్ ఏర్పడుతుంది. ఇది ప్రతి ఒక్కరినీ డీహైడ్రేట్ చేస్తుంది. అయితే, శరీరంలో నీరు లేకపోవడం వల్ల అనేక లక్షణాలు కనిపిస్తాయని నిపుణులు చెబుతున్నారు. తలనొప్పి: మీకు తీవ్రమైన తలనొప్పి ఉంటే, మీ శరీరం డీహైడ్రేట్ అయినట్లు తెలుసుకోండి. నీటి కొరత వల్ల.. శరీరం అలాంటి సంకేతాలను పంపుతుంది. ఈ సందర్భంలో, మెదడుకు రక్త ప్రసరణ, ఆక్సిజన్ లేకపోవడం వల్ల నిర్జలీకరణం సంభవిస్తుంది. ఆహార కోరికలు: మీరు నిర్జలీకరణానికి గురైనప్పుడు, ఆకలి, దాహం మధ్య వ్యత్యాసాన్ని మర్చిపోవడం సులభం. దాహం, ఆహారం కోసం ఆరాటపడటం, అతిగా తింటారు. దీని వల్ల మీ గొంతు కూడా ఎండిపోతుంది. దీని వల్ల అజీర్ణం, మలబద్ధకం సమస్యలు వస్తాయి. నోటి దుర్వాసన: ఇది నీటి కొరత వల్ల వస్తుంది. నోటి నుండి తరచుగా దుర్వాసన వస్తుంది. తక్కువ నీరు త్రాగడం వల్ల మీ గొంతు ఎండిపోతుంది. దీని వలన మీ నోటిలో బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది.

# నిమ్మ గడ్డితో ఎన్ని ప్రయోజనాలో..

మన గళం : అప్పుడప్పుడు కొంతమంది అనుకోకుండా మూడ్ ఆఫ్ లోకి వెళుతుంటారు. ఆ మానసిక స్థితిని సెట్ చేసుకునేందుకు అనేక ప్రయత్నాలు చేస్తుంటారు. మానసిక స్థితి ఆఫ్‌లో ఉన్నప్పుడు తాజా అనుభూతిని కలిగించే మొక్కను ఇదివరకే కనుగొన్నారు. ఆ మొక్కల్లో ఒకటే నిమ్మ గడ్డి. నిమ్మ గడ్డి అనేక లక్షణాలను కలిగి ఉంది. దాని రిఫ్రెష్ సువాసన మానసిక స్థితిని మెరుగుపరచడమే కాకుండా అనేక ఇతర ప్రయోజనాలను కూడా ఉన్నాయి. ఈ నిమ్మ గడ్డిని హెర్బ్‌గా కూడా ఉపయోగిస్తారు. దాని నూనె అనేక ఆరోగ్య సమస్యలను నయం చేయడానికి, పరిమళ ద్రవ్యాల తయారీలో కూడా ఉపయోగిస్తారు. దీన్ని ఇంట్లో కూడా సులభంగా పెంచుకోవచ్చు. ప్రస్తుతానికి, నిమ్మ గడ్డి వల్ల కలిగే ప్రయోజనాలు, దానిని ఎలా ఉపయోగించవచ్చో తెలుసుకుందాం. నిమ్మగడ్డితో మానసిక ప్రశాంతత.. మీ మానసిక స్థితిని మెరుగుపరచడానికి నిమ్మ గడ్డి సువాసన బాగా పనిచేస్తుంది. దీని సువాసన వేసవిలో తలనొప్పి నుంచి ఉపశమనం కలిగిస్తుంది. మీరు దాని నూనెను ఆయిల్ డిఫ్యూజర్‌లో ఉంచి ఉపయోగించవచ్చు. ఇది మీ ఇంటిని అంతటా ఆహ్లాదకరమైన సువాసనను వ్యాప్తి చేస్తుంది. లెమన్ గ్రాస్ తో రోగనిరోధక శక్తి.. లెమన్ గ్రాస్ తో టీ తయారు చేసి తాగవచ్చు. ఒక కప్పు వేడి నిమ్మ గడ్డి టీని సిప్ చేయడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందంటున్నారు నిపుణులు. రోగనిరోధక శక్తిని పెంచడానికి ఇది ఒక రుచికరమైన మార్గం. జీర్ణ సమస్యలకు చెక్.. పొట్ట సంబంధిత సమస్యల నుంచి ఉపశమనం కలిగించడంలో నిమ్మగడ్డి రసం సహాయపడుతుంది. లెమన్ గ్రాస్ టీ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అపానవాయువు, తిన్న తర్వాత అసౌకర్యంగా అనిపించడం వంటి సాధారణ జీర్ణ సమస్యల నుండి ఉపశమనాన్ని అందిస్తుంది. చర్మ సౌందర్యానికి.. నిమ్మ గడ్డి ఆరోగ్యానికి మాత్రమే కాకుండా చర్మానికి కూడా మేలు చేస్తుంది. మొటిమలు, జిడ్డు చర్మంతో ఇబ్బంది పడే వారు తమ చర్మ సంరక్షణలో నిమ్మగడ్డిని చేర్చుకోవాలి. ఇది యాంటీ బాక్టీరియల్, సహజ ప్రక్షాళనగా పనిచేస్తుంది. ఈ నీళ్లతో ముఖం కడుక్కోవచ్చు లేదా గ్రైండ్ చేసి ఫేస్ ప్యాక్ లా వేసుకోవచ్చు.




# తండ్రి బాటలోనే నాగ చైతన్యా..?



మన గళం : ఫ్లాపుల పరంపరకు తెరదించుతూ 'తండేల్' మూవీతో ఉపశమనాన్ని అందుకున్నాడు అక్కినేని నాగచైతన్య. ఈ సినిమా గురించి రిలీజ్ ముంగిట టీం చెప్పిన స్థాయిలో అద్భుతాలు జరిగిపోకున్నా.. ఉన్నంతలో మంచి ఫలితాన్నే అందుకుంది. దీంతో హమ్మయ్య అనుకున్న చైతూ.. తన తర్వాతి చిత్రానికి ఉత్సాహంగా సిద్ధమయ్యాడు. 'విరూపాక్ష' ఫేమ్ కార్తీక్ దండు దర్శకత్వంలో చైతూ.. ఒక భారీ మిస్టిక్ థ్రిల్లర్లో నటిస్తున్న సంగతి తెలిసిందే. భారీ బడ్జెట్లో బీవీఎస్ఎన్ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ మధ్యలో ఉంది. దీని తర్వాత చైతూ నటించే సినిమా గురించి ఇప్పుడు ఆసక్తికర ప్రచారం జరుగుతోంది. అతను ఓ తమిళ దర్శకుడితో జట్టు కట్టబోతున్నట్లు సమాచారం. అతనే.. పి.ఎస్.మిత్రన్. తమిళంలో థ్రిల్లర్ చిత్రాలకు పేరుపడ్డాడు మిత్రన్. ఇప్పటిదాకా అతను తీసినవన్నీ థ్రిల్లర్ సినిమాలే. విశాల్ హీరోగా తెరకెక్కిన బ్లాక్ బస్టర్ మూవీ 'ఇరింబు తిరై' (తెలుగులో అభిమన్యుడు) చిత్రంతో దర్శకుడిగా పరిచయం అయ్యాడు మిత్రన్. ఆ తర్వాత శివ కార్తికేయన్‌తో తీసిన 'శక్తి' సినిమా కూడా హిట్ అయింది. ఆపై కార్తితో అతను చేసిన 'సర్దార్' ఇంకా పెద్ద హిట్ అయింది. ప్రస్తుతం మిత్రన్.. కార్తితోనే 'సర్దార్-2' చేస్తున్నాడు. దీపావళికి ఆ సినిమా రిలీజ్ కాబోతోంది. మిత్రన్ తెలుగులో సినిమా చేస్తాడని ఇంతకుముందే వార్తలు వచ్చాయి. ఇప్పుడు చైతూతో అతను సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. తన శైలికి తగ్గట్లే థ్రిల్లర్ కథను చేయాలని అనుకుంటున్నాడట. అది పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కే అవకాశాలున్నాయి. ప్రస్తుతం చైతూ తండ్రి నాగార్జున సైతం రా.కార్తీక్ అనే తమిళ దర్శకుడితో సినిమాకు సన్నాహాలు చేసుకుంటున్నాడు. త్వరలోనే ఆ సినిమా మొదలు కాబోతోంది.

# అసాధ్యుడివయ్యా లోకేష్

మన గళం : కూలీ నుంచి ఇంకో లిరికల్ వీడియో వచ్చేసింది. పూజా హెగ్డే స్పెషల్ సాంగ్ ని లాంచ్ చేశారు. విచిత్రంగా ఇందులో రజనీకాంత్, నాగార్జున కనిపించలేదు. మలయాళ క్యారెక్టర్ ఆర్టిస్ట్ సౌభిన్ షాహిర్ తెగ హుషారుగా డాన్సు చేయడం ఫ్యాన్స్ ని షాక్ కి గురి చేసింది. షిప్ యార్డ్ లో మౌనికా అంటూ సాగే ఈ పాటకు అనిరుద్ రవిచందర్ ఎప్పటిలాగే క్రేజీ ట్యూన్ కంపోజ్ చేశాడు. వినగానే అర్థం కాకపోయినా మెల్లగా వినేకొద్దీ స్లో పాయిజన్ లా ఆకట్టుకుంటోంది. మెయిన్ క్యాస్టింగ్ లేకుండా పూజా హెగ్డే లాంటి టాప్ హీరోయిన్ ని పెట్టుకుని ఇలా చిత్రీకరించడం ఒక్క లోకేష్ కనగరాజ్ వల్లే సాధ్యమవుతుందేమో. మౌనికా సాంగ్ ఛార్ట్ బస్టర్ కావడం ఖాయం. అసలైన వీడియో కంటెంట్ దాచుకుని ఇలా పాటలతో హైప్ ఎక్కించడంలో లోకేష్, అనిరుద్ లు వంద శాతం మార్కులు కొట్టేస్తున్నారు. ఒకపక్క వార్ 2 నుంచి ఒక్క సాంగ్ బయటికి రాలేదు. టీజర్ తప్ప ఇప్పటిదాకా ఎలాంటి పబ్లిసిటీ చేయలేదు. కానీ పోటీలో ఉన్న కూలి మాత్రం ఇలా బజ్ విషయంలో దూసుకుపోవడం సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది. హార్బర్ కూలిగా రజినీకాంత్ నటిస్తున్న ఈ గ్యాంగ్ స్టర్ డ్రామాలో నాగార్జున విలన్ గా నటిస్తుండగా ఉపేంద్ర, అమీర్ ఖాన్ ప్రత్యేక పాత్రలు పోషిస్తున్నారు. చెన్నై మీడియాలో ప్రచారం జరుగుతున్నట్టు కూలి ట్రైలర్ లేకుండానే డైరెక్ట్ గా థియేటర్ రిలీజ్ జరిగినా ఆశ్చర్యపోనక్కర్లేదు. దానికి సరిపడా బజ్ క్రమంగా ఏర్పడుతోంది. పోస్ట్ ప్రొడక్షన్ చివరి దశ పనుల్లో ఉన్న కూలి జూలై నెలాఖరుకి బీజీఎమ్ తో సహా ఫస్ట్ కాపీ సిద్ధం చేసుకోబోతోంది. క్వాలిటీ విషయంలో రాజీ పడని లోకేష్ కనగరాజ్ ఈ ప్రాజెక్టు మీద రెండేళ్లుగా వర్క్ చేస్తున్నాడు. రజినీకాంత్ తక్కువ డేట్లతో వేగంగా పూర్తి చేసినప్పటికీ నిర్మాణాంతర కార్యక్రమాలకు ఎక్కువ సమయం తీసుకుంటున్నాడు. తమిళనాడు నుంచి మొదటి వెయ్యి కోట్ల గ్రాసర్ అవుతుందని కోలీవుడ్ ఫ్యాన్స్ గంపెడంత ఆశలతో ఎదురు కూస్తున్నారు.




# అనుష్క అభిమానులకు నిరాశ



మన గళం : అన్నీ అనుకున్న ప్రకారం జరిగి ఉంటే ఇవాళ అనుష్క ఘాటీ థియేటర్లలో విడుదలయ్యేది. ఇది వస్తుందనే నమ్మకంతో జూన్ నెలాఖరు దాకా బయ్యర్లు బోలెడు ఆశలు పెట్టుకున్నారు. తీరా చూస్తే మళ్ళీ వాయిదా పడింది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు, విఎఫ్ఎక్స్ అంటూ యువి సంస్థ కారణాలు చెబుతోంది కానీ మళ్ళీ ఎప్పుడు రిలీజనేది మాత్రం చెప్పడం లేదు. నిన్న జరిగిన బాహుబలి 10 ఇయర్స్ రీ యునియన్ వేడుకైనా వచ్చి ఉంటే బాగుండేది కానీ స్వీటీ దర్శనం జరగలేదు. ప్రభాస్, రాజమౌళి పర్సనల్ గా రిక్వెస్ట్ చేసినా వ్యక్తిగత కారణాల వల్ల అందుబాటులో లేనని బదులు చెప్పడంతో తను లేకుండానే సెలెబ్రేషన్స్ చేసుకున్నారు. మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి టైం నుంచే అనుష్క బయటికి రావడమనేది పెద్ద టాస్క్ అయిపోయింది. ఆ సినిమా ప్రమోషన్లలో కూడా అనుష్క నేరుగా కనిపించలేదు. ఏదో ఇంటర్వ్యూ చేసినా దాని వీడియో వదల్లేదు. సినిమా హిట్టయిపోయింది కాబట్టి సరిపోయింది కానీ లేదంటే సోషల్ మీడియాలో లేనిపోని డిస్కషన్ జరిగేది. ఇప్పుడు ఘాటీ వచ్చే టైం అయ్యింది. కెరీర్ లో మొదటిసారి లేడీ గ్యాంగ్ స్టర్ పాత్ర పోషించడం ఫ్యాన్స్ ఓ రేంజ్ లో అంచనాలు పెట్టుకున్నారు. ఇప్పటిదాకా చిన్న టీజర్, లిరికల్ సాంగ్ తప్ప ఎలాంటి ప్రమోషనల్ కంటెంట్ బయటికి రాలేదు. అవి కూడా పెద్దగా బజ్ పెంచలేకపోయాయి. అసలు అనుష్క బయటికి రాకపోవడం గురించి రకరకాల కథనాలు వస్తున్నా వాటికి క్లారిటీ రావాలంటే తను కనీసం ఒక్కసారైనా ప్రెస్ మీట్స్ లాంటి వాటిలో పాల్గొనాలి. ఘాటీ టైటిల్ రోల్ తనదే కాబట్టి ఈసారి తప్పుకునే ఛాన్స్ ఉండకపోవచ్చు. ఏదో ఒక ఈవెంట్ కైనా రావాల్సి ఉంటుంది. ా

## ఆ సమయంలో భార్య ఫోన్ చేసినా లిఫ్ట్ చేయను




మన గళం : కేవలం మాటలతోనే కాకుండా, బుమ్రా తన బౌలింగ్‌తోనూ అదరగొట్టాడు. ఈ మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లో 74 పరుగులిచ్చి 5 కీలక వికెట్లు పడగొట్టాడు. దీంతో లార్డ్స్ గౌరవ సూచిక బోర్డుపై తన పేరును లిఖించుకున్నాడు. ఈ ఘనత సాధించిన 14వ భారత బౌలర్‌గా నిలిచాడు. అతని అద్భుత ప్రదర్శన వల్లే ఇంగ్లాండ్‌ను 387 పరుగులకు కట్టడి చేయగలిగారు. ఇంగ్లాండ్‌తో జరుగుతున్న మూడో టెస్టులో తన అద్భుతమైన బౌలింగ్‌తో ఐదు వికెట్లు పడగొట్టి ఇంగ్లాండ్ బ్యాటింగ్ లైనప్‌ను దెబ్బతీసిన భారత పేస్ గుర్రం జస్ప్రీత్ బుమ్రా, మైదానం బయట కూడా తన చమత్కారంతో వార్తల్లో నిలిచాడు. మ్యాచ్ అనంతరం జరిగిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో అతను చేసిన ఒక సరదా వ్యాఖ్య ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. లార్డ్స్ వేదికగా జరిగిన మూడో టెస్టు రెండో రోజు ఆట ముగిసిన తర్వాత జస్ప్రీత్ బుమ్రా మీడియా సమావేశంలో పాల్గొన్నాడు. విలేకరులు అడుగుతున్న ప్రశ్నలకు సీరియస్‌గా సమాధానాలు ఇస్తున్న సమయంలో, అక్కడే ఉన్న ఒక విలేకరి ఫోన్ రింగ్ అవ్వడం మొదలైంది. దీంతో ఒక్కసారిగా అందరి దృష్టి అటువైపు మళ్లింది. ఆ సమయంలో బుమ్రా ఏమాత్రం తడుముకోకుండా, "ఎవరి భార్యో కాల్ చేస్తోంది. నేను మాత్రం ఫోన్ తీయను" అని నవ్వుతూ చమత్కరించాడు. అతని ఆకస్మిక స్పందనకు, చమత్కారానికి ప్రెస్ కాన్ఫరెన్స్‌లో ఉన్నవారంతా ఒక్కసారిగా నవ్వేశారు. ఈ సరదా సన్నివేశానికి సంబంధించిన వీడియో క్షణాల్లోనే సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. నెటిజన్లు బుమ్రా సమయస్ఫూర్తిని, హాస్య చతురతను ప్రశంసిస్తూ కామెంట్లు పెడుతున్నారు. కేవలం మాటలతోనే కాకుండా, బుమ్రా తన బౌలింగ్‌తోనూ అదరగొట్టాడు. ఈ మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లో 74 పరుగులిచ్చి 5 కీలక వికెట్లు పడగొట్టాడు. దీంతో లార్డ్స్ గౌరవ సూచిక బోర్డుపై తన పేరును లిఖించుకున్నాడు. ఈ ఘనత సాధించిన 14వ భారత బౌలర్‌గా నిలిచాడు. అతని అద్భుత ప్రదర్శన వల్లే ఇంగ్లాండ్‌ను 387 పరుగులకు కట్టడి చేయగలిగారు. ఒకవైపు తన పదునైన బంతులతో ప్రత్యర్థులను బెంబేలెత్తిస్తూనే, మరోవైపు ఇలాంటి సరదా సంఘటనలతో అభిమానులను అలరించడం బుమ్రాకే చెల్లింది. ఈ సంఘటనతో "సీరియస్ బౌలర్" వెనుక ఒక "సరదా మనిషి" కూడా ఉన్నాడని మరోసారి నిరూపితమైంది.

# స్ట్రీట్ క్రికెట్‌కు కూడా సరిపోడేమో, బెస్ట్ ఫ్రెండ్ అని ఛాన్స్ ఇస్తే..




మన గళం : లార్డ్స్ మైదానంలో భారత్, ఇంగ్లాండ్ మధ్య మూడో టెస్ట్ మ్యాచ్ జరుగుతోంది. ఈ మ్యాచ్ ప్లేయింగ్-11లో, ఒక ఆటగాడికి బాగా రాణించకపోయినా ఆడే అవకాశం లభించింది. కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ ఐపీఎల్‌లో తన కెప్టెన్సీలో ఆడిన ఓ ప్లేయర్‌కు ఛాన్సిచ్చాడు. భారత్, ఇంగ్లాండ్ మధ్య 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ జరుగుతోంది. ఈ సిరీస్‌లో మూడో మ్యాచ్ లార్డ్స్ మైదానంలో జరుగుతోంది. ఈ మ్యాచ్‌లో కూడా కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ తనకు ఇష్టమైన ఆటగాడికి జట్టులో స్థానం కల్పించాడు. ఈ ఆటగాడి ప్రదర్శన చూసిన తర్వాత, ఆ ఆటగాడికి టీం ఇండియాలో అవకాశం రావడం కష్టమని తెలుస్తోంది. కానీ, ఇలాంటి పేవలమైన ఫాం తర్వాత కూడా ఆ ప్లేయర్ టీం ఇండియా ప్లేయింగ్-11లో ఆడే అవకాశం పొందుతున్నాడు. కెప్టెన్ గిల్ అతనికి నిరంతరం తన జట్టులో అవకాశం ఇస్తున్నాడు. లార్డ్స్ మైదానంలో భారత్, ఇంగ్లాండ్ మధ్య మూడో టెస్ట్ మ్యాచ్ జరుగుతోంది. ఈ మ్యాచ్ ప్లేయింగ్-11లో, ఒక ఆటగాడికి బాగా రాణించకపోయినా ఆడే అవకాశం లభించింది. కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ ఐపీఎల్‌లో తన కెప్టెన్సీలో ఆడిన వాషింగ్టన్ సుందర్‌కు జట్టులో నిరంతర అవకాశాలు అందిస్తున్నాడు. కానీ, అతని ప్రదర్శనపై నిరంతరం ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్‌లో అతనికి బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ అవకాశం లభించింది. కానీ, అతను రెండింటిలోనూ అద్భుతంగా రాణించలేకపోయాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన సిరీస్‌లో తొలి మ్యాచ్‌లో టీం ఇండియా ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. ఆ తర్వాత, ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్‌లో, కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ వాషింగ్టన్ సుందర్‌కు ప్లేయింగ్-11లో స్థానం కల్పించాడు. కానీ, అతను బ్యాటింగ్, బంతితో బాగా రాణించలేకపోయాడు. ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్ మొదటి ఇన్నింగ్స్‌లో 42 పరుగులు, రెండవ ఇన్నింగ్స్‌లో 12 నాటౌట్‌గా నిలిచాడు. ఈ సంవత్సరం ఐపీఎల్‌లో శుభ్‌మాన్ గిల్ కెప్టెన్‌గా ఉన్న గుజరాత్ టైటాన్స్‌లో అతను సభ్యుడిగా ఉన్నాడు. ఈ ఆటగాడు 6 మ్యాచ్‌ల్లో కేవలం రెండు వికెట్లు మాత్రమే తీసుకొని 133 పరుగులు మాత్రమే చేశాడు. వాషింగ్టన్ సుందర్ కెరీర్ గురించి చెప్పాలంటే, అతనికి మూడు ఫార్మాట్లలో ఆడే అవకాశం లభించింది. ఇప్పటివరకు, అతను టీం ఇండియా తరపున 10 టెస్టులు, 23 వన్డేలు, 54 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. ఈ సమయంలో 26 వికెట్లు, వన్డేలలో 24, టీ20లలో 48 వికెట్లు పడగొట్టాడు. అదే సమయంలో టెస్టులలో 523 పరుగులు, వన్డేలలో 329, టీ20లలో 193 పరుగులు చేశాడు. అదే సమయంలో, అతనికి ఐపీఎల్‌లో 66 మ్యాచ్‌ల అనుభవం ఉంది. అతను ఐపీఎల్‌లో 511 పరుగులు, 39 వికెట్లు పడగొట్టాడు.

# టైటిల్ పోరుకు స్పెయిన్ స్టార్



మన గళం :స్పెయిన్ స్టార్ కార్లోస్ అల్కరాస్ వింబుల్డన్‌లో ముచ్చటగా మూడోసారి ఫైనల్‌కు చేరుకున్నాడు. వింబుల్డన్‌లో వరుసగా 20వ మ్యాచ్‌లో గెలుపొందిన డిఫెండింగ్ చాంపియన్.. హ్యాట్రిక్ టైటిల్‌కు రంగం సిద్ధం చేసుకున్నాడు. శుక్రవారం జరిగిన పురుషుల సింగిల్స్ సెమీఫైనల్లో టేలర్ ఫ్రిట్జ్ (అమెరికా)పై కార్లోస్ అల్కరాస్ 6-4, 5-7, 6-3, 7-6(8-6)తో విజయం సాధించాడు. సుమారు మూడు గంటల పాటు సాగిన సెమీస్ సమరంలో నాల్గో సీడ్ అమెరికన్.. యంగ్ స్పెయిన్ బుల్‌ను నిలువరించటంలో తేలిపోయాడు. 2023, 2024లో వింబుల్డన్ చాంపియన్‌గా నిలిచిన కార్లోస్ అల్కరాస్.. ముచ్చటగా మూడోసారి ఫైనల్‌కు చేరుకుని హ్యాట్రిక్ టైటిల్‌పై కన్నేశాడు. వరల్డ్ నం.1 జానిక్ సినర్ (ఇటలీ), టెన్నిస్ దిగ్గజం నొవాక్ జకోవిచ్ (సెర్బియా) తలపడుతున్న సెమీఫైనల్ విజేతతో కార్లోస్ అల్కరాస్ ఫైనల్లో పోటీపడనున్నాడు. ఫ్రెంచ్ ఓపెన్‌లో అసమాన విజయంతో వింబుల్డన్‌కు వచ్చిన కార్లోస్ అల్కరాస్ పచ్చికపై ప్రతాపం చూపిస్తున్నాడు. వింబుల్డన్‌లో వరుసగా 20వ మ్యాచ్‌లో గెలుపొందిన అల్కరాస్.. ఐదో సీడ్, అమెరికా ఆటగాడు టేలర్ ఫ్రిట్జ్‌ను చిత్తు చేశాడు. టేలర్ ఫ్రిట్జ్ నాలుగు సెట్లలోనే చేతులెత్తేసినా.. అల్కరాస్‌కు మంచి పోటీ ఇచ్చాడు. 19 ఏస్‌లు కొట్టిన టేలర్ ఫ్రిట్జ్ 44 విన్నర్లు సాధించాడు. అల్కరాస్ 13 ఏస్‌లు, 58 విన్నర్లతో మెరిశాడు. నాలుగు సెట్లలో అల్కరాస్ సర్వ్‌ను టేలర్ ఒక్కసారే బ్రేక్ చేయగా.. స్పెయిన్ బుల్ ఆ పనిమూడు సార్లు చేశాడు. నాల్గో సెట్ టైబ్రేకర్‌కు దారితీయగా.. 8-6తో పైచేయి సాధించిన అల్కరాస్ ఐదో సెట్ అవసరం లేకుండానే ఫైనల్‌కు చేరుకున్నాడు. పాయింట్ల పరంగా 122-112తో అల్కరాస్ ఆధిపత్యం చూపించాడు.

Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310